12 వేల మంది ఉద్యోగాలు ఊస్టింగ్!

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎ స్) 2024లో 12,000 ఉద్యోగాల ను తగ్గించనుందని ప్రకటించింది. ా×, ఆర్థిక మాంద్యం ప్రభావం వలన ఐటీ రంగంలో అనిశ్చితి పెరిగింది. క్లయింట్ల వద్ద ప్రాజెక్టులు విలంబం అవడం, ఖర్చులు తగ్గించుకోవడం వంటి కారణాలతో ఉద్యోగాలు తగ్గిస్తున్నట్లు టీసీఎస్ తెలిపింది. సాఫ్ట్‌వేర్ రంగం అనిశ్చితిగా మారుపేరుగా మారిపోతుంది. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడు ఎన్ని కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తున్నాయో అంత కంటే ఎక్కువ ఉద్యోగాలు కూడా పోతున్నాయి.తాజాగా ఏఐ కారణంగా ఒక్క కంపెనీ నుంచే ఏకంగా 12 వేల ఉద్యోగులు ఇంటికి పోవాల్సిన పరిస్థితి నెలకొంది. భారతదేశపు అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 2026 ఆర్థిక సంవత్సరంలో తన ఉద్యోగులను 2 శాతం తగ్గించుకోనుంది. ఇది ప్రధానంగా మధ్య, సీనియర్


# ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వెల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 29 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 84



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# బనకచర్ల ప్రాజక్ట్ పనులు ఇంకా చేపట్టలేదు

- బనకచర్లపై కేంద్రం కీలక ప్రకటన
- ఈ ప్రాజక్ట్ సాంకేతిక - ఆర్థిక అంచనాల కోసం కేంద్రం తగిన ప్రక్రియను అనుసరిస్తోంది
- ఈ ప్రాజెక్ట్‌పై సంబంధిత అధికారులు, పరీవాహక ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నాం



**సూర్య న్యూఢిల్లీ**

బనకచర్ల ప్రాజక్ట్ పనులు ఇంకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్ట లేదని కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక, ఆర్థిక అంచనా కోసం ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించినట్లు తెలిపారు. ఈ ప్రాజక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు లేవనెత్తుతూ... లేఖ రాసిందని గుర్తు చేశారు. ఈ ప్రాజక్ట్ సాంకేతిక - ఆర్థిక అంచనాల కోసం కేంద్రం తగిన ప్రక్రియను అనుసరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్‌పై సంబంధిత అధికారులు, పరీవాహక - మిగతా3లో




## భూమ్మీద దేన్నైనా ఫోర్జరీ చేస్తారు కదా?

- ఈసీకి 'సుప్రీం' ప్రశ్న
- ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ ఎలక్టోరల్ ఫొటో ఐడెంటిటీ కార్డు ని చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్ల కింద పరిగణించాల్సిందే
- బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌లో భాగంగా ఆధార్‌ను గుర్తింపుకార్డుగా ఈసీ పరిగణించడం లేదు



## ఆ నిధులు పక్కదారి పట్టించారు

- కేసీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్
- గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది
- ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలి
- కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి



## 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశాం

- భారత సైన్యం సత్తాకు 'ఆపరేషన్ సిందూర్' నిదర్శనం
- మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిది
- పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## ఫలించిన ట్రంప్ దౌత్యం

- థాయ్-కంబోడియా తక్షణ కాల్పుల విరమణ
- థాయ్-కంబోడియా తాజా సరిహద్దు ఘర్షణలకు ఎట్టకేలకు ముగింపు
- ఈ ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం దశాబ్దాలుగా కొనసాగుతున్నదే
- అయితే.. ఈ ఏడాది మే చివరి వారంలో కంబోడియన్ సైనికుడి కాల్చివేత ఘటన నుంచి 817 కిలోమీటర్ల సరిహద్దు వెంట ఉద్రిక్తతలు



## పహల్గాం ఉగ్రదాడి సూత్రదారి సులేమాన్ షా హతం!

- పరేషన్ మహదేవ్ పేరుతో చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్
- ఆపరేషన్‌లో శ్రీనగర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం
- గత ఏడాది శ్రీనగర్-సోన్‌మార్గ్ హైవేలోని జడ్-మోర్హ్ టన్నెల్ నిర్మాణ పనుల్లో ఉన్న ఏడుగురిని హత్య చేసిన ఘటనలో కూడా సులేమాన్ ప్రమేయం

# ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమే

- నెలరోజులైనా 'సిగాచి' బాధితులకు అందని పరిహారం..
- ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి హరీశ్‌రావు
- 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది
- బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటున్నారు
- ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు
- ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు



**సూర్య సంగారెడ్డి**

సిగాచీ పరిశ్రమలో పేలుళ్ల సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటున్నారు. - మిగతా3లో




## లోకల్‌బాడీ ఎన్నికల్లో బీసీలకు పెద్ద పీట వేస్తాం

- బీసీ కమిషన్ తీసుకొచ్చింది మోదీనే
- ' కేసీఆర్ గతంలో ఎంబీసీ ఛైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.
- ఇక కాంగ్రెస్ కుల గణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.
- తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు




## సృష్టి కథ.. ఇంతింత కాదయా

**సూర్య విజయవాడ/హైదరాబాద్**

సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే డాక్టర్ అట్లూరి నమ్రతతో సహా 8 మందిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే కేసుల నేపథ్యంలో.. నగరంలోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను రాత్రికి రాత్రే ఎత్తేసినట్లు తెలుస్తోంది. సెంటర్‌కి ఉన్న బోర్డులను తొలగించడంతో పాటు సెల్లార్‌లో ఉన్న రెండు కార్లు మాయం అయ్యాయి. అదే సమయంలో.. విజయవాడ సెంటర్‌కు అనుమతులు లేవని, అక్రమంగా నిర్వహిస్తున్నారని జిల్లా వైద్యాధికారులు నిన్న ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో సోమవారం ఉదయం సెంటర్‌కు ఉన్న - మిగతా3లో

# ప్రత్యేక రైలులో ఢిల్లీకి!

- బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రధానంగా చర్చ
- సచివాలయంలో మంత్రివర్గ సమావేశం
- సుమారు 5 గంటలపాటు జరిగిన కేబినెట్ భేటీ
- బీసీ రిజర్వేషన్ల అంశంపై మంత్రివర్గ సమావేశంలో చర్చ
- ఎమ్మెల్యేలు, బీసీ సంఘాల నాయకులు అందులోనే ప్రయాణం
- వీలైతే.. పలువురు మంత్రులు కూడా అదే రైలులో..
- రాష్ట్రపతితో భేటీ తర్వాత పార్టీ అధిష్ఠానంతో చర్చించే అవకాశం



# భూమ్మీద దేన్నైనా ఫోర్జరీ చేస్తారు కదా?

బీహార్ ఓటరు జాబితా సవరణలో.. ఆధార్ కార్డుకు పౌరసత్వ గుర్తింపుకార్డుల జాబితా నుంచి మినహాయింపు ఇవ్వడాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం మరోసారి తీవ్రంగా పరిగణించింది. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ ఎలక్టోరల్ ఫొటో ఐడెంటిటీ కార్డు ని చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్ల కింద పరిగణించాల్సిందేనని కేంద్ర ఎన్నికల సంఘానికి స్పష్టం చేసింది. బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌లో భాగంగా ఆధార్‌ను గుర్తింపుకార్డుగా ఈసీ పరిగణించడం లేదు. తద్వారా ఓట్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టులో కేసు నడుస్తోంది. సోమవారం విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత ధర్మాసనం ఈసీని ఉద్దేశించి కీలక వ్యాఖ్య చేసింది. "భూమ్మీద దేనినైనా ఫోర్జరీ చేస్తారు కదా?" అని కేంద్ర ఎన్నికల సంఘం అభ్యంతరాలపై సూటిగా ప్రశ్నను సంధించింది. ఈ క్రమంలో.. ఆధార్‌ను తిరస్కరిస్తూ.. బీహార్ ఓటర్ల రివిజన్ ప్రక్రియలో ఓట్లను తొలగిస్తూ వస్తోంది ఎన్నికల సంఘం. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. జులై 10వ తేదీ నాటి విచారణ సందర్భంగా బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్ సబబేనన్న సుప్రీం ధర్మాసనం.. అదే సమయంలో ఆధార్, ఎపిక్, రేషన్ కార్డులనూ పరిగణనలోకి తీసుకోవాల్సిందేనని ఈసీకి స్పష్టం చేసింది. అయితే.. ఇవాళ్టి వాదనల సందర్భంగా ఆధార్‌ను ప్రూఫ్ ఆఫ్ సిటిజన్‌షిప్‌గా పరిగణించడం కుదరదని, రేషన్ కార్డులు నకిలీవి సృష్టించే అవకాశం లేకపోలేదని.. కాబట్టి వాటి మీద ఆధారపడలేమని ఈసీ వాదనలు వినిపించింది. అలాగే ఓటర్ నమోదు ప్రక్రియలో ఆధార్‌ను కేవలం ఐడెంటిటీ ప్రూఫ్‌గా మాత్రమే పరిగణిస్తామని పేర్కొంది. దీనిపై సుప్రీం కోర్టు స్పందించింది.




ఈ భూమ్మీద ఏ డాక్యుమెంట్‌ను ఫోర్జరీ చేయలేరో చెప్పాలంటూ ఈసీని ప్రశ్నించింది. ఓటర్ నమోదు సమయంలో ఆధార్ ప్రస్తావన ఉంటున్నప్పటికీ.. ఓటరు జాబితా గుర్తింపు కోసం ఎందుకు పరిగణించడం లేదని మరోసారి నిలదీసింది. ఈ క్రమంలో.. ఆధార్, ఎపిక్‌ని బీహార్ ఓటర్ రోల్ రివిజన్‌కు చేర్చాలంటూ ఆదేశించింది. ఎన్నికల సంఘం జాబితాలోని ఏదీ నిర్ణయాత్మక పత్రం కాదు కదా. ఆధార్, ఎపిక్ విషయాల్లో మీరు ఎత్తిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటే గనుక రేపు మీరు అంగీకరించిన ఇతర పత్రాలు కూడా ఫోర్జరీ జరిగితే.. దాన్ని నిరోధించే వ్యవస్థ ఎక్కడ? అని ఈసీకి ప్రశ్న ఎదురైంది. అదే సమయంలో.. ఆగస్టు 1వ తేదీన ఈసీ ప్రచురించబోయే బీహార్ ఓటర్ల డ్రాఫ్ట్ లిస్ట్‌పై మధ్యంతర స్టే విధించాలని పిటిషనర్ల తరపు న్యాయవాది గోపాల్ శంకర్‌నారాయణన్ కోరారు. అయితే.. రేపటి విచారణలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని బెంచ్ స్పష్టం చేసింది.

# 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశాం

**న్యూఢిల్లీ:** భారత సైన్యం సత్తాకు 'ఆపరేషన్ సిందూర్' నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టుబెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు. 2025 మే 10వ తేదీని మధ్యాహ్నం సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై



క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు.

**పాక్ ఓటమిని అంగీకరించింది**

పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకుపడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు.

**ఎలాంటి ఒత్తిడి లేదు**

ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు.

**విమానాల కూల్చివేతపై..**

ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.

# సొంత దేశాన్నే ఏర్పాటు చేయొచ్చు.. అయితే?


ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఉంటూ, రెండంతస్థుల భవనంలో వెస్ట్ ఆర్కిటికా, సబోర్గా, పొల్వియా, లాడోనియా తదితర నకిలీ దేశాల రాయబార కార్యాలయాలను నిర్వహిస్తున్న హర్ష్ వర్ధన్ జైన్‌ను ఇటీవల ఉత్తర ప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ అరెస్టు చేసింది. ఈ నేపథ్యంలో ఆయన సాగించిన అనేక బాగోతాలు వెలుగులోకి వస్తున్నాయి. 47 ఏళ్ల ఈ మోసగాడు దౌత్యపరమైన ప్లేట్లు కలిగిన లగ్జరీ కార్లలో తిరిగాడు. దశాబ్ద కాలంలో 162 విదేశాల్లో పర్యటించాడు. రూ. 300 కోట్ల ఆర్థిక కుంభకోణాన్ని నడిపాడని ఉత్తర ప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్)దర్యాప్తులో వెల్లడైంది. అయితే ఇంతకీ కొత్త దేశాన్ని ఎలా సృష్టిస్తారు? ఇందుకు ఏ విధమైన రూపకల్పన చేస్తారు? దేశ జెండాలు, పాస్‌పోర్ట్‌లు, రాజ్యాంగాలు, జాతీయ గుర్తింపులను ఎలా సృష్టిస్తారు.. అనే వివరాల్లోకి వెళ్లే ముందు ఒక స్వతంత్ర దేశాన్ని ఎలా ఏర్పాటు చేయాలని విషయంలోకి వెళదాం. మోంటెవీడియో కన్వెన్షన్ ప్రకారం ఒక దేశానికి నాలుగు లక్షణాలు అవసరం. ఎవరూ హక్కుదారులుకాని భూభాగం, శాశ్వత జనాభా, అధికార ప్రభుత్వం, దౌత్యంలో పాల్గొనే సామర్థ్యం అనేవి తప్పనిసరి. అయితే ఐక్యరాజ్య సమితి గుర్తింపు లేకపోతే ఆ దేశానికి గుర్తింపు దక్కదు. అయినప్పటికీ ఇటువంటి దేశాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. 2019లో భారత్ విడిచి పారిపోయిన అత్యాచార నిందితుడు నిత్యానంద కొంతకాలానికి తెరపైకి వచ్చి, తాను ఒక కొత్త దేశాన్ని స్థాపించానని, దానికి యునైటెడ్ స్టేట్ ఆఫ్ కైలాస అని పేరు పెట్టానని తెలిపాడు. ఈ దేశం ఏర్పాటుకు తన అనుచరులు ఈక్వెడార్ సమీపంలో భూమిని కొనుగోలు చేశారని నిత్యానంద తెలిపారు. అయితే అది వాస్తవానికి ఎక్కడ ఉందో ఎవరికీ ఖచ్చితంగా తెలియదు.



నిత్యానంద వాదనను ఈక్వెడార్ తిరస్కరించింది. తమ గడ్డపై లేదా సమీపంలో అలాంటి దేశం ఏదీ లేదని స్పష్టం చేసింది. అయితే నిత్యానంద మాత్రం తన దేశం పేరుతో కైలాస వెబ్‌సైట్‌లు, సోషల్ మీడియా హ్యాండిల్స్, దౌత్య మిషన్లు, సొంత పాస్‌పోర్ట్‌లు, కరెన్సీని జారీ చేశారు. 2023 ఫిబ్రవరిలో నిత్యానంద సహాయకురాలు విజయప్రియ జనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నప్పుడు కైలాస దేశం అందరి దృష్టిని ఆకర్షించింది. కైలాస దేశం ప్రపంచంలోని పలు దేశాలలో తన రాయబార కార్యాలయాలను ప్రారంభించిందని ఐక్యరాజ్య సమితిలో విజయప్రియ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా, స్వయం ప్రకటిత సూక్ష్మదేశాలు చాలానే ఉన్నాయి. 1967లో పాడీ రాయ్ బేట్స్ బ్రిటిష్ సైనిక వేదిక అయిన సీలాండ్‌ను ఆక్రమించి, ఒక దేశంగా ప్రకటించాడు. దానికి ఒక జెండా, రాజ్యాంగం రూపొందించాడు. పాస్‌పోర్ట్‌లను కూడా జారీ చేశాడు. అయితే నేటికీ ఎవరూ సీలాండ్‌ను సార్వభౌమ దేశంగా గుర్తించ లేదు. ఇదేవిధంగా చెక్ రిపబ్లిక్ నేత వీటీ జెడ్లికా 2015లో లిబర్ల్యాండ్‌ను స్వేచ్ఛావాద కలల దేశంగా ప్రకటించాడు. అయితే నేటికీ దీనికి గుర్తింపు లేదు. ఏది ఏమైనప్పటికీ దేశ నిర్మాణం అంత తేలికైన పనేమీ కాదు.

## ఉత్తరప్రదేశ్ లాంగెస్ట్ సీఎంగా యోగీ ఆదిత్యనాథ్‌కు గుర్తింపు

ఉత్తరప్రదేశ్‌కు వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా యోగీ ఆదిత్యనాథ్ గుర్తింపు పొందారు. యూపీకి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఇప్పటివరకు మాజీ సీఎం గోవింద్ వల్లభ్ పంత్ ఉన్నారు. ఇప్పుడు ఆయన రికార్డును యోగీ ఆదిత్యనాథ్ బద్దలుకొట్టారు. గోవింద్ వల్లభ్ పంత్ వరుసగా 8 సంవత్సరాల 127 రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగి, రాష్ట్రానికి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. సోమవారంతో కలిపి యోగీ ఆదిత్యనాథ్ వరుసగా 8 సంవత్సరాల 4 నెలల 10 రోజులు యూపీ సీఎంగా కొనసాగారు. దాంతో గోవింద్ వల్లభ్ పంత్ రికార్డు బద్దలైంది. ఈ విషయాన్ని యూపీ సీఎంవో వెల్లడించింది.



## పహల్గాం ఉగ్రదాడి సూత్రదారి సులేమాన్ షా హతం..!



పహల్గాం ఉగ్రదాడి సూత్రదారి సులేమాన్ షా అలియాస్, మూసా ఫౌజీ భద్రతా బలగాల చేతిలో హతమయ్యాడు. ఆపరేషన్ మహదేవ్ పేరుతో చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతాబలగాలు సోమవారం మధ్యాహ్నం జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చాయి. హతమైన ముగ్గురు ఉగ్రవాదుల్లో పహల్గాం ఉగ్రదాడి సూత్రదారి సులేమాన్ షా అలియాస్ మూసా ఫౌజీ ఉన్నట్లు బలగాలు గుర్తించాయి. ఈ విషయాన్ని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. లష్కరే తోయిబా టాప్ కమాండర్ అయిన సులేమాన్ షా పహల్గామ్ ఉగ్రదాడికి కుట్రపన్నడమే కాకుండా ఆ దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్నాడని భద్రతాబలగాలకు చెందిన విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గత ఏడాది శ్రీనగర్-సోన్‌మార్గ్ హైవేలోని జడ్-మోర్హ్ టన్నెల్ నిర్మాణ పనుల్లో ఉన్న ఏడుగురిని హత్య చేసిన ఘటనలో కూడా సులేమాన్ ప్రమేయం ఉన్నట్లు తెలిసింది. జమ్ముకశ్మీర్ పోలీసులు, ఆర్మీ సంయుక్తంగా తాజా ఆపరేషన్ చేపట్టాయి.

ఉగ్రవాదుల నుంచి భద్రతాబలగాలు 17 గ్రనేడ్‌లు, ఒక %వీ%4 కార్బైన్, రెండు %ూాఖ%-47 రైఫిల్స్‌ను స్వాధీనం చేసుకున్నాయి. శ్రీనగర్‌లోని దచిగామ్ ఏరియాలో మౌంట్ మహదేవ్ సమీపంలో ఎన్‌కౌంటర్ జరిగింది. దచిగామ్ ఏరియాలో ముగ్గురు ఉగ్రవాదులు ఉన్నారని సమాచారం అందడంతో భద్రతాబలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ముగ్గురిని హతమార్చాయి. జబర్వాన్, మహదేవ్ పర్వత శ్రేణుల మధ్య జరిగే ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌కు మహదేవ్ అని పేరుపెట్టారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్ 22న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో మారణహోమానికి పాల్పడ్డారు. పర్యాటకులే లక్ష్యంగా కాల్పులకు పాల్పడి 26 మంది ప్రాణాలు తీశారు. వారిలో 25 మంది భారత పౌరులు, ఒక నేపాలీ ఉన్నారు. ఆ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. ఆపరేషన్‌లో భాగంగా పాక్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేసింది. మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ లోక్‌సభలో చర్చ మొదలైంది. లోక్‌సభలో చర్చ మొదలైన రోజే పహల్గామ్ ఉగ్రదాడి సూత్రదారి ఎన్‌కౌంటర్‌లో హతమవడం గమనార్హం.

## చెత్తతో విమానం చేసి.. గాలిలో చక్కర్లు కొట్టి..

**పట్నా:** నేటి తరం యువత ఆధునిక సాంకేతికతను ఆకళింపు చేసుకుని, నూతన ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో మన చుట్టుపక్కల దొరికే వస్తువులతోనే నూతన వస్తువులు రూపొందుతున్నాయి. ఇవి చూపరులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తున్నాయి. బీహార్‌కు చెందిన ఒక యువకుడు చేసిన అద్భుతం ఇప్పుడు అందరినీ అమితంగా ఆకట్టుకుంటోంది. బీహార్ కుర్రాడు అవనీష్ కుమార్ తనకు ఎటువంటి డిగ్రీ లేకున్నా, అపారమైన సాంకేతిక నైపుణ్యాలను ఆకళింపు చేసుకున్నాడు. పెద్దపెద్ద శాస్త్రవేత్తలే ఆశ్చర్యపోయేలాంటి ఆవిష్కరణను మన ముందుకు తెచ్చాడు. కేవలం చెత్తతో(వ్యర్థాలతో) ఏకంగా విమానాన్ని తయారు చేశాడు. ఇందుకోసం అతనేమీ ఎటువంటి ల్యాబ్ పైనకూడా ఆధారపడలేదు. తగినంత డబ్బులు కూడా లేని అవనీష్ విమానాన్ని తయారుచేసి, దాన్ని విజయవంతంగా ప్రయోగించాడు. ఈ విమానం తయారీకి అవనీష్ కేవలం ఏడు వేల రూపాయలు ఖర్చుచేశాడు. దీనికి సంబంధించిన వీడియో అందరినీ అలరిస్తోంది. ఏదో చేయాలన్న తపన ఉండి పట్టుదలతో ప్రయత్నిస్తే అసాధ్యమన్నది ఏదీ ఉండదని అవనీష్ నిరూపించాడు. అవనీస్ రూపొందించిన విమానాన్ని, దానిలో ప్రయాణిస్తున్న అతనిని చూసేందుకు వందలాదిమంది తరలిరావడాన్ని మనం ఈ వైరల్ వీడియోలో చూడవచ్చు. వారంతా అవనీష్‌ను ఉత్సాహపరచడాన్ని గమనించవచ్చు.



## ఫలించిన ట్రంప్ దౌత్యం..

ఆసియా దేశాలు థాయ్-కంబోడియా తాజా సరిహద్దు ఘర్షణలకు ఎట్టకేలకు ముగింపు పడింది. ఇరు దేశాలు ఎలాంటి షరతులు లేకుండా తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ విషయాన్ని చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన మలేషియా ప్రధాని అన్వర్ అబ్రహీం సోమవారం ప్రకటించారు. ఈ ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం దశాబ్దాలుగా కొనసాగుతున్నదే. అయితే.. ఈ ఏడాది మే చివరి వారంలో కంబోడియన్ సైనికుడి కాల్చివేత ఘటన నుంచి 817 కిలోమీటర్ల సరిహద్దు వెంట ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరు దేశాల పరస్పర ఆరోపలతో దాడులను మొదలై.. తీవ్రతరం అవుతూ వచ్చాయి. ఈ క్రమంలో.. గత నాలుగైదు రోజుల ఘర్షణల్లో ఇరు దేశాలకు చెందిన 34 మంది మరణించగా, లక్షా 68వేల మంది నిర్వాసితులు అయ్యారు. దీంతో యుద్ధం ఆపేందుకు థాయ్-కంబోడియా నేతలతో తాను మాట్లాడానని, వారు చర్చలు జరిపేందుకు సంసిద్ధత వ్యక్తంచేశారని జులై 26వ తేదీన సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అదే సమయంలో.. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం మధ్యవర్తిత్వం చేసేందుకు ముందుకొచ్చారు. ఆయన ఆహ్వానం మేరకు పుత్రజయ(మలేషియాలో)లోని ఇబ్రహీం నివాసంలో సోమవారం థాయ్ తాత్కాలిక ప్రధాని పుమ్థామ్ వేచాయచాయ్, కంబోడియా ప్రధాని హున్‌మానెట్ సమావేశయ్యారు. ఈ భేటీకి చైనా, అమెరికా రాయబారులు కూడా హాజరయ్యారు. భేటీ తర్వాత మలేషియా ప్రధాని అన్వర్ ఇరు దేశ ప్రధానుల చేతులను చేతిలో ఉంచి సంధి కుదిర్చినట్లు ప్రకటించారు. ట్రంప్ ప్రతిపాదన మేరకు ఇరు దేశాల ప్రధానులం కాల్పుల విరమణకు అంగీకరించాం అని కంబోడియా ప్రధాని హున్‌మానెట్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. అయితే సోమవారం చర్చల సమయంలోనూ ఇరు దేశాల సరిహద్దుల్లో ఘర్షణలు కొనసాగినట్లు సమాచారం.

**ఇరుదేశాల ఘర్షణలు దేనికంటే..**

ప్రాచీన హిందూ దేవాలయాలు అయిన తా మోయాన్ థామ్, 11వ శతాబ్దపు ప్రేహ్ విహార్ ఆలయాలు ఇరు దేశాల సరిహద్దు వివాదాలకు కేంద్రంగా ఉన్నాయి. 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం ప్రేహ్ విహార్ ఆలయాన్ని కంబోడియాకే చెందుతుందని తీర్పు ఇచ్చింది. అయితే.. థాయ్‌లాండ్ ఆ తీర్పును ఖండిస్తూ ఇచ్చింది. 2008లో %ఖచీజూాజూ% వారసత్వ ప్రదేశంగా నమోదు చేయాలన్న ప్రయత్నం తర్వాత ఇరు దేశాల ఉద్రిక్తతలు పెరిగాయి. 2025 మే నెల చివర్లో నుంచి సరిహద్దు వివాదం ముదరసాగింది. ఈ క్రమంలో ప్రైవేట్‌గా సంధి కోసం ప్రయత్నించిన పేటోంగ్టార్న్ షినవత్రా.. కంబోడియా మాజీ ప్రధాని హున్ సేన్‌కి ఫోన్ కాల్ చేసి 'అంకుల్' అంటూ మాట్లాడింది. ఆ కాల్ రికార్డ్ బయటకు రావడంతో.. అనూహ్యంగా ఆమె పదవి నుంచి వైదొలగాల్సి(సస్పెండ్) వచ్చింది. ఈ తరుణంలో.. జూన్‌లో కంబోడియా అంతర్జాతీయ న్యాయస్థానాన్ని వివాద పరిష్కారానికి కోరింది. థాయ్‌లాండ్ మాత్రం న్యాయస్థాన అధికారాన్ని అంగీకరించలేదు, ద్వైపాక్షిక చర్చలే సరైన మార్గమని పేర్కొంది.

# ఇది ముమ్మాటీకి ప్రభుత్వ వైఫల్యమే

-మొదటిపేజీ తరువాయి

ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార?ండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చువుతుందని బాధితుల కుటుంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటుంబీకులు అంటున్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్షలు ఇచ్చి, నెలనెలా వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.
'బాధితులకు పరిహారం ఇవ్వాలని సైంటిస్ట్ ఫర్ పీపుల్ స్వచ్ఛంధ సంస్థ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది.
నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలి. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



'మేం అందరం డిమాండ్ చేస్తే తెల్లారి మెల్లగ సీఎం వచ్చి, మీడియా ముందు ఫోజులు కొట్టిండు.

కంపెనీని తిట్టినట్లు బిల్డప్ ఇచ్చి పోయిండు. కోటి ఎవరు ఇస్తారు..? ప్రభుత్వమా, కంపెనీనా..? అని మీడియా అడిగితే ఎవరు ఇస్తే ఏందని ఆ రోజు సీఎం దబాయించిండు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు. అక్కడ మూడు రోజుల్లో ఇస్తే, ఇక్కడ నెల రోజులు గడిచింది. అయినా ఎందుకు ఇవ్వడం లేదు. ఇచ్చిన హామీ మేరకు మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు. తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.
అసలు ఎవరు ఇస్తరు, ఎక్కడ ఇస్తరు..? నువ్వు పట్టించుకోవు. కంపెనీ పట్టించుకోదు. కరోనా సమయంలో కేసీఆర్ వలస కార్మికులను పట్టించుకున్నరు. సీఎస్‌కు బాధ్యతలు అప్పగించి కార్మికులను జార?ండ్, యూపీ, బీహార్ లాంటి వారి సొంత రాష్ట్రాలకు రైళ్లలో పంపించారు. వలస కార్మికులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు అని వారికి ఎంతో గౌరవం ఇచ్చాడు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం మృతదేహాలను నూనె డబ్బాల్లో ప్యాక్ చేసి ఇచ్చిండు. ఇది రేవంత్ రెడ్డి, ఈ కాంగ్రెస్ దుర్మార్గ, అమానవీయ చరిత్ర. వలస కార్మికుల డెడ్ బాడీలను అగౌరవపరిచావు. ఇంత దారుణం ఎందుకు రేవంత్ రెడ్డి' అని మాజీ మంత్రి ప్రశ్నించారు. 'అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదు. నువ్వు వేసిన కమీటి రిపోర్టు యాడ పోయింది..? నెల రోజులు గడస్తున్నా 54 మంది ప్రాణాలు తీసిన కంపెనీపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. మృతుల్లో తెలంగాణకు చెందిన వారు ఇద్దరు, ఏపీకి చెందిన వారు 9 మంది, మరో 43 మంది యూపీ, బీహార్, జార?ండ్ తదితర రాష్ట్రాల వారు ఉన్నారు. ఎవరిదైనా ప్రాణమే. ఎందుకు ఇంత నిర్లక్ష్యం..? చనిపోయిన వారికి కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు వెంటనే అందించాలి. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలి. గతంలో ఇలాంటి ప్రమాదమే సంగారెడ్డిలో జరిగితే వారం రోజుల్లో రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా, సర్టిఫికెట్లు ఇంటికి వెళ్లి ఇచ్చినం. నెల గడుస్తున్నది తప్ప ఎప్పుడైనా ఈ ఘటన మీద సమీక్ష చేసావా..? ఢిల్లీకి వెళ్లడం రావడం తప్ప ఏనాడైనా బాధతో ఒక రివ్యూ అయినా చేసావా..? ఎస్ఎల్‌బీసీ ఘటన జరిగి 150 రోజులు అయినా శవాలు బయటికి రావడంలేదు. వారు చనిపోయారో, బతికి ఉన్నారో తెలియదు. సిగాచి ఘటనలో 8 మంది శవాలు ఇవ్వలేదు. బొక్కలు ఇవ్వలేదు. బూడిద ఇవ్వలేదు' అని హరీశ్‌రావు విమర్శించారు. 'ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం. ప్రమాదాలు జరిగినప్పుడు సకాలంలో స్పందించడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం. మృతదేహాలు అప్పగించడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం. పరిహారం చెల్లించడంలో రేవంత్ ప్రభుత్వం ఘోర వైఫల్యం. బాధితులను సకాలంలో మంచి ఆసుపత్రులకు చేర్చి ఉంటే ఆరు ప్రాణాలు దక్కేవి. ఆసుపత్రిలో చేరాక సరైన వైద్యం అందక ఆరుగురు చనిపోయారు. ఇప్పటికీ 14 మంది ఆసుపత్రిలో ఉంటే, అందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. వారు చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నరు. వారికైనా మంచి వైద్యం అందించు. నీ కుటుంబసభ్యులు ఆసుపత్రిలో ఉంటే ఇట్లనే చూస్తవా..? కాపాడుకోవా..? ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే హెలికాప్టర్లు వేసుకొని వెళ్లారు తప్ప డెడ్ బాడీలు తేలేదు. చేపలు మంచిగుంటయని ఓ మంత్రి చేపల పులుసు తిన్నడు. పెట్టిన డేట్లు మారాయి తప్ప, డెడ్ బాడీలను బయటికి తేలేదు. ఎస్ఎల్బీసీ, సిగాచి ఘటనల్లో ప్రభుత్వ బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తున్నది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే జైళ్లలో పెడతావు. కేసులు పెడతావు. 54 మంది ప్రాణాలు బలితీసుకున్న కంపెనీపై మాత్రం కేసు పెట్టవు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటికైనా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరపున పోరాటం తీవ్రతరం చేస్తాం' మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు.

# సృష్టి కథ.. ఇంతింత కాదయా

-మొదటిపేజీ తరువాయి

బోర్డులు మాయం కావడం గమనార్హం. ఉదయం 11గం. అయినా సిబ్బంది సెంటర్‌కు రాలేదు. మరోవైపు ల్యాబ్ ఇంఛార్జి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.
యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ పై వచ్చిన ఆరోపణలపై అధికారులు చర్యలు సిద్ధం అవుతుండగా.. డాక్టర్ కరుణ, డాక్టర్ వైశాలి, మిగతా సిబ్బంది సైతం అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సమాచారం. మరోవైపు.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సెంటర్ వద్దకు చేరుకుని పరిశీలనలు జరుపుతున్నారు.
సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసులో దర్యాప్తు లోతుల్లోకి వెళ్లే కొద్దీ.. సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మరొకరి వీర్యకణాలతో సంతానం కలిగించడం లాంటి గలీజు దందా ఓ కేసు ద్వారా బయటపడింది. సికింద్రాబాద్‌లో ఇది చోటు చేసుకోగా.. అటుపై విజయవాడ, విశాఖపట్నంలో సెంటర్‌లలోనూ ఇంతకు మించే వ్యవహారాలు జరిగాయని తేలింది. వేరే మహిళకు పుట్టిన బిడ్డను తీసుకొచ్చి.. సరోగసి ద్వారా పుట్టిందని నమ్మించే ప్రయత్నాలు జరిగాయని వెల్లడైంది. గతంలోనూ ఈ సెంటర్లపై ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. పేద మహిళలకు డబ్బు ఆశ చూపి సరోగసికి ఒప్పించి పిల్లలు లేని వారి నుంచి లక్షలు రూపాయలు వసూలు చేసింది డాక్టర్ నమ్రతా. ఢిల్లీకి చెందిన గర్భిణిని ఫ్లైట్‌లో విశాఖకు తీసుకొచ్చి .. కోల్‌కతాలోని ఓ దంపతులకు సరోగసి బిడ్డగా అప్పగించింది. ఇందుకుగానూ రూ.30 లక్షలు వసూలు చేసి.. ఇదే విధంగా కోట్ల రూపాయల దందా చేసినట్లు తేలింది. దీంతో ఆమెపై కేసు నమోదు కావడంతో పాటు సెంటర్‌లకు సీజ్ పడడం, ఆమె లైసెన్స్‌లు రద్దు కావడం జరిగిది. అయితే..




**తీగలాగితే..**

సికింద్రాబాద్ యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ కేంద్రం ఘటనతో.. శనివారం ఉత్తర మండలం డీసీపీ సాధనరష్మి పెరుమాళ్, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి, రెవెన్యూ అధికారులు తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా వీర్య సేకరణ, ఐవీఎఫ్, సరోగసీ విధానం తదితర అంశాలను అధికారులు గుర్తించారు. ఇదే సమయంలో విశాఖపట్నం, విజయవాడల్లోనూ సోదాలు చేపట్టారు. ఏపీ, తెలంగాణ, ఒడిశా, కోల్‌కతాలలో యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీవారు బ్రాంచీలు నిర్వహిస్తున్నట్టు నిర్ధారణకు వచ్చారు. ఆసుపత్రి నిర్వాహకులపై గతంలో హైదరాబాద్ కేపీహెచ్‌బీ, గోపాలపురం పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నమ్రత వైద్యురాలి లైసెన్స్ రద్దు చేసినా(గతంలో) మరొక వైద్యురాలి పేరుతో అక్రమ సరోగసీ దందా కొనసాగిస్తున్నట్టు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ తరుణంలో.. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఆగడాలపై పోలీసుల ఆరాలు తీయగా షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి. వ్యాపార అభివృద్ధి కోసం బీహార్ నుంచి పూజారులను రప్పించి మరీ 9 రోజులపాటు నమ్రత హోమాలు చేయించింది. బెజవాడ సృష్టిలో.. డాక్టర్ కరుణ, డాక్టర్ సోనాలి, డాక్టర్ వైశాలి ఆధ్వర్యంలో సెంటర్‌ను నమ్రత నడిపిస్తోంది. ఇటు విశాఖలోనూ మహారాణిపేట పీఎస్ పరిధిలోని సెంటర్‌లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. 2023లోనే వీటి లైసెన్సు ముగిశాయి. అయినా కూడా రెండు ఫ్లోర్‌లలో అనధికార సెంటర్లు నడుపుతున్నట్లు గుర్తించారు. అక్కడి మేనేజర్ కళ్యాణిని అదుపులోకి తీసుకుని.. కీలక రికార్డులు స్వాధీనపర్చుకున్నారు. ఇక్కడా ఇతర డాక్టర్ల లైసెన్స్‌ల మీద నమ్రత నడిపిస్తున్న దందా బయటపడింది.

**నమ్రతకు నమ్మిన బంటుగా కల్యాణి..**

విశాఖ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో మేనేజర్‌గా పని చేసిన కల్యాణి అరాచకాలు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి. పేద మహిళలకు డబ్బు ఆశ చూపడంలో కల్యాణి నెట్ వర్క్ కీలకమని, వాళ్లకు బ్రెయిన్‌వాష్ చేయడంలో కల్యాణి సిద్ధహస్తురాలిగా మారిందని పోలీసులు గుర్తించారు. 2020 నుంచి నమ్రతతో కలిసి పని చేస్తున్న కల్యాణి.. గతంలో ఓ ఆసుపత్రిలో నర్సుగా పనిచేసింది. అయితే ఈ ఐదేళ్లలో నర్సు నుంచి ఏకంగా ఓ యూనిట్ మేనేజర్‌గా ఆమె ఎదిగడం కొసమెరుపు.

## ప్రత్యేక రైలులో ఢిల్లీకి!

సచివాలయంలో మంత్రివర్గ సమావేశం సుమారు 5 గంటల పాటు జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రధానంగా చర్చించారు. గవర్నర్ వద్దకు పంపిన ఆర్డినెన్స్ అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. దీంతో పాటు ఎంబీబీఎస్ కౌన్సెలింగ్‌కు సంబంధించిన స్థానికత అంశంపై కూడా కేబినెట్‌లో చర్చించారు. ఏజీని కలిసిన మంత్రి దామోదర : స్థానికత అంశంపై స్పష్టత కోసం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సమావేశం మధ్యలోనే ఏజీ సుదర్శన్‌రెడ్డిని కలిసేందుకు వెళ్లారు. రాష్ట్ర విద్యార్థుల ప్రయోజనాలు కాపాడాలని ఏజీకి మంత్రి విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టులో ఈ మేరకు వాదనలు వినిపించాలని సూచించారు. అవసరమైతే సీనియర్ న్యాయవాదుల సహకారం తీసుకోవాలని మంత్రి కోరారు. స్థానికత అంశంపై సుప్రీంకోర్టులో వాదనలు : స్థానికులకే మెడికల్ సీట్లు దక్కేలా ప్రభుత్వం గతేడాది జీవో 33ను తీసుకొచ్చింది. అయితే స్థానిక కోటా సీట్లు తమకూ ఇవ్వాలని ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు. దీంతో స్థానికత అంశంపై సుప్రీంకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. వచ్చేనెల 5న సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సీఎం ఆదేశాల మేరకు మంత్రి, ఏజీని కలిసి, స్థానిక విద్యార్థుల ప్రయోజనాలు కాపాడాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కోరేవారు మాతో ఢిల్లీకి రావాలి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు భాజపా నేతలు తెలంగాణ శాసనసభలో ఆమోదం తెలిపి ఢిల్లీలో అడ్డుకుంటున్నారని మంత్రి పొన్న ప్రభాకర్ విలేకరుల సమావేశంలో విమర్శించారు. మంత్రివర్గ భేటీ అనంతరం ఆయన పలు విషయాలపై సచివాలయంలో మాట్లాడారు. వచ్చే నెల ఆగస్టు 5,6,7 తేదీల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అపాయింట్ కోరామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోరేవారంతా తమతో కలిసి ఢిల్లీకి రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

## ఆ నిధులు పక్కదారి పట్టించారు..

**హైదరాబాద్:** గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని తెలిపారు మంత్రి సీతక్క. అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## బనకచర్ల ప్రాజక్ట్ పనులు ఇంకా చేపట్టలేదు

-మొదటిపేజీ తరువాయి

ప్రాంత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. సోమవారం రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ నేత, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర జల శక్తి మంత్రి రాజ్ భూషణ్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. సముద్రంలోకి వృథాగా వెళ్లే గోదావరి మిగులు జలాలను రాయలసీమకు తరలించి.. సస్యశ్యామలం చేయాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఆ క్రమంలో గోదావరిపై బనకచర్ల ప్రాజెక్ట్‌ను రూ. 81,900 కోట్లతో నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ క్రమంలో అఖిల పక్షం ఏర్పాటు చేసి.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా తీర్మానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని పలువురు మంత్రులు ఢిల్లీలోని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి.. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకోవాలని.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు భవిష్యత్తులో కలిగే సమస్యలను వివరించింది. దీంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం సమర్పించిన దస్త్రాన్ని కేంద్రం జలశక్తి మంత్రిత్వ శాఖ పక్కన పెట్టింది. ఆ తర్వాత.. ఇటీవల న్యూఢిల్లీ వేదికగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన తెలుగు రాష్ట్రాల సీఎంలు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలు ఈ సందర్భంగా వీరు చర్చించారు. అనంతరం ఈ అంశంపై నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలంటూ ఈ భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి ఇరు రాష్ట్రాల భారీ నీటి పారుదల శాఖ మంత్రులతోపాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## లోకల్‌బాడీ ఎన్నికల్లో బీసీలకు పెద్ద పీట వేస్తాం'

**హైదరాబాద్:** చిత్తశుద్ధితో బీసీల కోసం పనిచేసేది ప్రధాని నరేంద్ర మోదీనేనని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పష్టం చేశారు. బీసీ కమిషన్ తీసుకొచ్చింది మోదీనేనని ఆయన తెలిపారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి మాట్లాడిన ఆయన.. ' కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశారు.. కానీ నివేదిక బయటపెట్టలేదు, తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారు. కేసీఆర్ కూడా 52 శాతం మంది కంటే ఎక్కువగా ఉన్నారని అసెంబ్లీలో నోరుజారారు. కానీ ఆయన 38 శాతం ఉన్నారని చెప్పాలని చూసి దొరికిపోయారు. ఇక కాంగ్రెస్ కుల గణన కొన్ని మండలాల్లో జరగనే లేదు. ఎలా పూర్తి చేశారు. నిజంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయటపెట్టలేదు. అందుకే కేంద్ర ప్రభుత్వం, జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తాం. 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తాం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు' అని రాంచందర్ రావు విమర్శించారు.

## పాలన గాలికి.. ప్రగతి కాటికి.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం: కేటీఆర్

**హైదరాబాద్:** ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం అంటూ.. మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) మండిపడ్డారు. గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన హస్తం పార్టీ, అధికారం దక్కించుకున్న తర్వాత ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్నదని ధ్వజమెత్తారు. నాగు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునేందుకు కుట్ర పన్నుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నాడు కేసీఆర్ పాలనలో పల్లె, పల్లెకు ప్రగతి రథచక్రాలు. ప్రతి చేనుకు నీళ్లు.. ప్రతి చేతికి పని. ఇంటింటికి తాగునీళ్లు.. ఆడబిడ్డలకు తప్పిన ఇబ్బందులు. నాడు ప్రగతిబాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని నిందలు. నేడు పల్లె, పల్లెలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునే కుట్ర. అన్ని రంగాలలో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి .. ఇప్పుడు తీరిగ్గా ఆదాయం కోసం మద్యం అమ్మకాలను నమ్ముకున్న అసమర్థ కాంగ్రెస్ సర్కార్. ఏడాది క్రితం సగటున ఒక వ్యక్తి మద్యం కోసం చేసే ఖర్చు రూ.897. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సగటున ఒక వ్యక్తి మద్యం మీద చేస్తున్న ఖర్చు రూ.1623కు పెరిగింది. లైసెన్స్ గడువు మూడేళ్లకు పెంచి, ధరఖాస్తు ధర రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయం. నాడు మద్యం అమ్మకాలపై విమర్శలు, నేడు అధికారం దక్కించుకుని ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్న కాంగ్రెస్ సర్కార్.

# అనివార్యమైన పులుల సంరక్షణ

29 జూల్కైన ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం నిర్వహిస్తారు. పులుల ఆవాసాల రక్షణ, విస్తరణకు ప్రోత్సహించడానికి... పులుల పరిరక్షణపై అవగాహన ద్వారా పొందే మద్దతుకోసం 2010 నుండి ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో జరిగిన పులుల సంరక్షణ సమావేశంలో ఈ అంతర్జాతీయ పులుల దినోత్సవం ప్రకటించ బడింది. పులుల సహజ ఆవాసాలను పరిరక్షించే విధంగా వ్యవస్థను ప్రోత్సహించడం, పులి సంరక్షణ గురించి ప్రజలలో అవగాహన పెంచి వారినుండి సహాయాన్ని అందుకోవడం ఈ దినోత్సవ ముఖ్యోద్ధేశ్యం. ఈ దినాన్ని పురస్కరించుకొని పులుల సంరంక్షకణ, వాటి సంతతి వృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల గురించి ప్రణాళికలు ప్రభుత్వాలు సిద్ధం చేసుకుంటాయి. పులులు పుట్టాక... ఎక్కువ కాలం తమ తల్లిదండ్రులపై ఆధారపడవు. తమకు తమ కాళ్లపై తాము నిలబడటానికి ఇష్టపడతాయి. రెండేళ్లు కాగానే విడిగా వెళ్లిపోతాయి. మగ పులులకు మూడేళ్ల తర్వాత సెక్సువల్ మెచ్యూరిటీ వస్తుంది. ఆడ పులులకు నాలుగేళ్ల తర్వాత అది వస్తుంది. పులులు 20 ఏళ్ల దాకా బతుకుతాయి. పులి పిల్లలు పుట్టినప్పుడు వాటికి కళ్లు కనపడవు. తమ తల్లు నుంచి వచ్చే వాసనను బట్టీ తల్లిని అనుసరిస్తాయి. పులి పిల్లల్లో సగం ఆకలితో చనిపోతాయి. చలికి వాతావరణ పరిస్థితులకు తట్టుకోలేక చనిపోతాయి. ప్రతీ పులికీ చారలు వేర్వేరుగా ఉంటాయి. మనుషుల్లో ఏ ఇద్దరికీ ఒకేలాంటి వేలి ముద్రలు ఉండనట్లే... ఏ రెండు పులులకూ ఒకేరకమైన చారలు ఉండవు. పులులు బాగా ఈదగలవు. ఆహారం కోసం చాలా దూరం ఈదుతూ వెళ్లగలవు. సింహాలు గుంపులుగా జీవిస్తాయి. పులులు విడివిడిగా జీవిస్తాయి. ప్రతీ పులీ తనకంటూ ప్రత్యేక ప్రాంతాన్ని ఎంచుకుంటుంది. బాగా పెరిగిన పులి 140 కేజీల నుంచి 300 కేజీల దాకా ఉంటుంది. పులులు గంటకు 65 కిలోమీటర్ల వేగంతో పరుగెడతాయి. పులుల పాదాల కింద మెత్తగా ఉండి, నడిచేటప్పుడు శబ్దం రాదు. వేటాడేటప్పుడు నిశ్చబ్దంగా వచ్చి పరుగెడతాయి. పులిని, 1986 నుండి ఐయుసిఎన్ రెడ్ జాబితాలో అంతరించిపోతున్న జాబితాలో చేర్చారు. గత 100 సంవత్సరాలలో, 97 శాతం అడవి పులులను ప్రపంచం కోల్పోయింది. 20వ శతాబ్దపు ప్రారంభంలో పులి లెక్కింపులో లక్ష ఉన్నట్లు తెలగా, 2013 లో 3274 కు తరువాత 2014 లో 3200 తగ్గిపోయాయి. మానవులు నగరాల విస్తరణ, వ్యవసాయం తదితర కారణాల వల్ల పులుల 93శాతం మేర సహజ ఆవాసం కోల్పోయాయి. అంతే కాకుండా, మానవ - వన్యప్రాణి సంఘర్షణ, వాతావరణ మార్పు కూడా పులుల జనాభా క్షీణతకు, మనుగడ నష్టానికి కారణాలు. ప్రపంచ దేశాల్లో, అత్యధిక సంఖ్యలో 2226 పులులతో భారత దేశం ఉంది. భారత దేశం తర్వాత 500 పులులతో మలేషియా అనుసరిస్తున్నది. 2004 లో 440 పులులతో మూడో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్, టైగర్ సెన్సస్ 2015 లో 106 కు పులుల జనాభా క్షీణతను చవిచూసింది. పులులు అంతరించి పోకుండా రక్షించడానికి 2010 లో రష్యాలోని సెయింట్ పీటర్స్బర్గ్ టైగర్ సమ్మిట్ వద్ద పులుల దినోత్సవం స్థాపించ బడింది. ఈ సమ్మిట్ 2022 కల్లా ప్రపంచ పులుల జనాభా రెట్టింపు చేసేందుకు ప్రతినపూనింది. జాతీయ పులుల సంరక్షణ ప్రాధికార సంస్థ (నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ– ఎన్‌టీసీఏ) దేశవ్యాప్తంగా పులులను లెక్కిస్తుంది. రాష్ట్రాల్లోని అన్ని అడవుల్లో నాలుగేళ్లకో సారి ఈ గణన జరుగుతుంది. వన్యప్రాణుల గణాంక సేకరణ దేశంలోని అన్ని అటవీ ప్రాంతాల్లో జరుగుతుంది. అటవీ సిబ్బంది రోజూ సుమారు నాలుగు కిలోమీటర్లు నడుచు కుంటూ వెళ్లి, పులులతో పాటు ఇతర వన్యప్రాణుల ఆధారాలను అన్వేషిస్తారు. 2014 నుండి ఎన్‌టీసీఏ వన్యప్రాణుల లెక్కింపులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలను వాడుతోంది. వీటిని వన్యప్రాణులు తిరిగే ప్రదేశాల్లో ఎదురెదురుగా చెట్లకు అమరుస్తారు. ఒకటి నుంచి రెండు అడుగుల ఎత్తులో ఉంచే ఈ కెమెరాలు 24 గంటలూ వాటంతటవే పనిచేస్తాయి. చిత్రాల్లోని జంతువుల ఎత్తు, చారలు, నడకను పరిగణన లోకి తీసుకొని వాటి సంఖ్యను లెక్క గడతారు. భారత దేశంలో దాదాపు 3 వేల పులులు ఉన్నాయని లెక్కలు చెపు తున్నాయి. పులుల ఆవాసానికి ప్రపంచంలోనే భారత దేశం అనువైన ప్రాంతం. దేశంలో క్రమంగా పులుల జనాభా పెరిగి పోతోంది. 2006లో 1,411, 2010లో 1,726, 2014లో 2,226 పులులు ఉండగా, 2018లో ఆ సంఖ్య 2,967కు చేరుకుంది. ప్రతి నాలుగేండ్లకు ఒకసారి పులుల గణన చేపడుతారు. 2014లో అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పులుల సంఖ్య 68 కాగా, 2018 నాటికి ఏపీ, తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కు చేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. దేశం లోని అతిపెద్ద అభయారణ్యాల్లో ఒకటైన నాగార్జునసాగర్ - శ్రీశైలం పులుల అభయారణ్యంలో 2006లో 95 పులులు ఉండేవి. 2010లో వీటి సంఖ్య 72కు, 2014 నాటికి 68కి తగ్గింది. అయితే, 2018 లెక్కల్లో ఈ సంఖ్య పెరిగింది. రాచ ఠీవికి పెట్టింది పేరైన పులి భారతదేశ జాతీయ జంతువు. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించిన భారత్ మరుసటి ఏడాది ప్రాజెక్ట్ టైగర్‌ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చింది. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఆలిండియా టైగర్ ఎస్టిమేషన్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ అడవుల్లో 26 పులులు ఉన్నట్లు తేలింది. గతంలో 20 పులులు ఉన్నట్లు ఓ అంచనా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ చేపట్టిన అటవీ రక్షణ చర్యల వల్లే పులుల సంఖ్య పెరిగేందుకు దోహద పడ్డాయి. తెలంగాణలో పులుల సంఖ్య పెంచే కార్యక్రమాలను రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడు తున్నారు. రాష్ట్రంలో కవ్వాల్, ఆమ్రాబాద్ రెండు అభయా రణ్యాలున్నాయి. రాబోవు రోజుల్లో పులుల అభివృద్ధికి మరిన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమే కాకుండా వాటి రక్షణ కోసం వ్యవస్థను కట్టుదిట్టం చేయడానికి, చర్యలు తీసుకుంటున్నారు. పులి చర్మం, గోళ్ల కోసం వాటిని చంపే వారి పట్ల శిక్షలను కఠిన తరం చేసేందుకు కార్యాచరణ అనుసరిస్తున్నారు.

# సంతాన వరదాయిని గరుడ పంచమి

శ్రావణ శుక్ల పక్ష పంచమి "నాగ పంచమి"తోపాటు "గరుడ పంచమి" అని కూడా పేరు. ఈ దినం నాడు నాగుల నుంచి రక్షణ పొంది, నాగదోషం తగులకుండా పిల్లలను కాపాడుకొనేందుకు, నిర్మలమైన మనస్సు, తెలివైన పిల్లలు పుట్టడం కోసం చేసే గరుడ పంచమి నాడు గరుడ పూజ ఆచారంగా ఉంది. మేరు పర్వతంతో సమానమైన శరీరం కలవాడు, సప్త సముద్రాల్లోని జలాన్నంతటినీ ఒక్కరెక్క విసురుతో ఎగరగొట్టగల రెక్కల బలం కలవాడు. అందువలనే గరుడునికి సుపర్ణుడు అను పేరు సార్ధకమైనది. గరుత్మంతుడు మహా విష్ణువుకు వాహనంగా ప్రసిద్ధుడు. మహాబలశాలి. విష్ణువు ఎక్కడికి వెళ్ళాలన్నా గురుడవాహనుడై వెళ్ళి, ఆపన్నుల రక్షణ గావిస్తారు. వ్యాస మహర్షి విరచిత అష్టాదశ పురాణాలలో మరణానంతర నరక లోక వర్ణన, పాపాలకు విధించ బడే శిక్షలు, ప్రాయశ్చిత్తాలు, పుణ్య సాధనా మార్గాలు, పితృకార్య వివరాలతో 18 వేల శ్లోకాలు గల గరుడ పురాణం ఒకటి. అధర్వణ వేదంలో గరుడోపనిషత్తులో విషదహార అని వైనతేయ ప్రస్తావన ఉంది. గరుడ పంచమికి సంబంధించి భవిష్యత్ పురాణంలో ప్రస్తావన ఉంది. సముద్ర మధనంలో "ఉచ్చైశ్రవం" అనే గుఱ్ఱం ఉద్భవించింది. అది శ్వేతవర్ణం కలది. కశ్యపుడు, వినతల కుమారుడు గరుడుడు. ఓ రోజు వినత ఆమె తోడు కోడలు కద్రువ విహార సమయంలో ఆ తెల్లటి గుఱ్ఱాన్ని చూశారు. కద్రువ, వినతతో గుఱ్ఱం తెల్లగా ఉన్న తోకమాత్రం నల్లగా ఉంది అని చెప్పగా, వినత గుఱ్ఱం మొత్తం తెల్లగానే ఉంది అని చెప్పింది. వాళ్ళిద్దరు ఒక పందెం వేసుకొన్నారు. గుఱ్ఱపు తోక నల్లగా ఉంటే వినత కద్రువకు దాస్యం చేయాలని, గుఱ్ఱం మొత్తం తెల్లగా ఉంటే వినతకు కద్రువ దాస్యం చేయాలని పందెం. కద్రువ తన కపటబుద్ధితో, తన సంతానమైన నాగులను పిలిచి అశ్వవాలాన్ని పట్టి వ్రేలాడమని కోరగా. దానికి వారెవ్వరు అంగీకరించలేదు. అందుకు కోపగించిన కద్రువ " జనమేజయుని సర్పయాగం లో నశించాలని" శపించింది. ఒక్క కర్కోటకుడు అనే కుమారుడు అశ్వవాలాన్ని పట్టి వ్రేలాడి తల్లి పందాన్ని గెలిపించాడు. కశ్యప ప్రజాపతి తన భార్యలైన వినత, కద్రువకు సంతాన ప్రాప్తికై పుత్ర కామేష్టి యాగం చేసిన ఫలితంగా, సతుల కోరికలపై కద్రువకు వెయ్యి అండాలు, వినతకు రెండు అండాలు పుడ తాయి. కద్రువ అండాల నుండి వాసుకి, ఆది శేషుడు, ఆదిగా వేయి పాములు జన్మిస్తాయి. వినత తొందర పడి ఒక అండాన్ని చిదమగా కాళ్ళు లేని, మొండెం మాత్రమే గల అనూరుడు జన్మిస్తాడు.



దానితో తన సవతికి, తన తల్లి దాసీగా ఉండాలని అనూరుడు శాపమిచ్చి, రెండవ అండం జాగ్రత్తగా దాచితే, దానినుండి జన్మించిన వాడే దాస్య విముక్తి కలిగిస్తాడని చెపుతూ, సూర్యునికి అనూరుడు రథ సారధిగా వెళతాడు. తర్వాత గరుత్మంతుడు జన్మిస్తాడు. శ్రావణ శుద్ధ పంచమి నాడు గరుత్మంతుడు అమృతాపహరణం చేసినందున గరుడ పంచమి అనే పేరు వచ్చింది. గరుడుడు అమృతం తెచ్చి తన సవతి తల్లికి ఇచ్చి కన్నతల్లికి దాస్య విముక్తి గావించాడు. అయితే ఇంద్రునితో గరుడుని ఒడంబడిక కారణంగా, అమృతం నాగులకు లభించలేదు. కనుక వారు అసంతృప్తులైనారు. అసంతృప్తులైన నాగులకు తృప్తి కలిగించడం కోసం వాటికి పూజలు జరపడం విరోధితో జతపడిన పర్వంగా భావిస్తారు. పురాణ గాధలు చూస్తే నాగులకు, గరుడుడికి విరోధమున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ విరోధంలో గరుడుడు విజేతగా నిలుస్తాడు. భారత దేశంలో కొన్ని చోట్ల గరుడుడు పరాజి తుడైనట్లు గాథలున్నాయి. గరుత్మంతుడికి, నాగరాజైన తక్షకునికి ఒకసారి యుద్ధం జరగగా, గరుడుడు ఓడి పోవడం జరిగింది. నాగ ప్రతిమ గల యంత్రపు బిళ్ళను మెడలో వేలాడ తీసుకుని ఉండే షరతుపై ఇరువురికి రాజీ కుదిరింది. వంగదేశంలో ఈ పురాణ కథ ఉంది. సర్పరాజుకు, గరుత్మంతుడు నమస్కరిస్తూ ఉన్నట్లు శిల్ప ఖండాలు కూడా నేపాళం తదితర ప్రాంతాలలో ఉన్నాయి. వ్రత రత్నాకరంలో గురుడ పంచమి ప్రస్తావన ఉంది. పంచాంగాలలో సైతం నాగ పంచమి, గరుడ పంచమి రెంటినీ పేర్కొంటారు. విష్ణువుకు గరుడుడు వాహనం కావడం వల్ల, వైష్ణవాలయాలలో ఆ వాహనాలు ఉండడం వాటి మీద స్వాముల ఊరేగింపులు జరపడం పరిపాటి. దేవాలయాల్లో గరుడ వాహనాలను గమనిస్తే, ఒక మోకాలు వంచి, మరో మోకాలు మీద నిటారుగా కూర్చొని రెండు చేతులనూ చాచి మూలవిరాట్టును చూస్తూ ఉంటాడు. దాని అంతరార్థం "స్వామి నా కర్తవ్య నిర్వహణ కోసం నేను ఏ క్షణంలోనైనా సిద్ధమే" అని. సర్వశక్తి సంపన్నుడు అయి ఉండీ, సవతి సోదరులను వీపున మోస్తూ, అవమానాలను ఓర్చి, తల్లికీ, తనకూ గల దాస్య బంధనాలను తెంపి, మహా విష్ణువుకు వాహనంగా వినుతికెక్కిన వినతా పుత్రుడైన వైనతేయుడు ప్రాతఃస్మరణీయుడు.

# జీవవైవిధ్యంతోనే మానవాళి మనుగడ

వన్యప్రాణుల్లో రాజసం, ఆహార్యంలో హుందాతనం, అమాయకత్వం, ఠీవి, చూపుల్లో స్ఫురద్రూపం, నడకలో గాంభీర్యం, పరుగులో వాయు వేగం, శరీరంలో శక్తి ఊట, దినచర్యలో చురుకుదనం లాంటి ప్రత్యేక లక్షణాలకు పర్యాయపదంగా పులి జాతి నిలుస్తున్నది. అడవికి రాజు సింహమే అయినప్పటికీ వేగంగా పరుగెత్తడంలో రారాజుగా పులి ముందున్నది. వన్యప్రాణులతో మమేకం అవుతూ, సహజీవనం చేస్తున్న పులి జాతిని "అంబరిల్లా స్పీసీస్ లేదా గొడుగు జాతి"గా కూడా పిలుస్తారు. అడవుల్లో శాకాహార జంతువులను తన ఆహారం కోసం వేటాడుతూ, ఆ జంతువుల జనాభాను పెరగకుండా చూస్తూ, హరిత వనాలను రక్షించే పరోక్ష విధులను పులులు నిర్వహిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులులను వేటాడడం లాంటి పలు కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట 29 జూలై రోజున "అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ డే" పాటించడం 2010 నుంచి ఆనవాయితీగా మారింది. పులులను కాపాడుకోవడం, వాటి ఆవాసాలను సంరక్షించుకోవడం, అక్రమ వేటలను మానుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడే ప్రాధాన్యాన్ని వివరించడం, టైగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం, టైగర్ రిజర్వులను నియంత్రించడం లాంటి అంశాల్లో సామాన్య జనాలకు అవగాహన కల్పించడానికి ఈ వేదికలను ఉపయోగించుకోవాలి. పిల్లుల జాతిలో అతి పెద్ద జంతువుగా పులికి పేరుంది. 2025 అంతర్జాత పులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం" అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణ బాధ్యతలను వివరించడం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా కేవలం 13 దేశాల్లోనే పులులు ఉన్నాయి. ఇండియా(3,682 పులుల జనాభా), రష్యా (750), ఇండోనేషియా (400), నేపాల్(355), థాయిలాండ్ (189), భూటాన్ (151), మలేషియా (150), బంగ్లాదేశ్ (146), మియన్మార్(22),



చైనా (20), వియత్నామ్(05), లావోస్ (02 పులులు) అనబడే దేశాల్లోనే పులులు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యధిక పులుల జనాభా భారత్‌లో ఉన్నందున మన "జాతీయ జంతువు"గా "రాయల్ టైగర్"ను నిర్ణయించారు. భారత ప్రభుత్వ చొరవతో పులుల జాతిని సంరక్షించడానికి 1973లో "ప్రాజెక్ట్ టైగర్" 2006లో "జాతీయ పులుల సంరక్షణ అథారిటీ"లను స్థాపించడంతో పాటు 58 టైగర్ రిజర్వులను నిర్వహించడం జరుగుతోంది. భారత్‌లో 2014లో 2,236 పులులు, 2018లో 2,967 పులులు ఉండగా, 2022లో 3,682 పులుల జనాభా ఉన్నది. ప్రపంచ పులుల జనాభాలో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల జనాభా వృద్ధి రేటు 6.1 శాతంగా నమోదు అవుతున్నది. శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులుల జనాభా నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. చర్మం, గోళ్లు, దంతాలు, మాంసం, ఎముకలు, జుట్టు లాంటి అవయవాల కోసం పులులను అక్రమంగా వేటాడి చంపడం జరుగుతోంది. సగటున 15 ఏండ్లు బతికే పులుల బరువు 600 ఫౌండ్ల వరకు ఉంటుంది. నీటిలో ఈదగలిగే సామర్థ్యం కలిగిన పులులు ఒక పూట 88 పౌండ్ల మాంసం తినగలుగుతాయి. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తున్న నవ్య మానవాళి, అవి మానవ ఆవాసాల్లోకి రావడం, సాధు జంతువులపై దాడి చేయడం, మానవులపై సహితం దాడి చేయడంతో మనం నేడు తగిన మూల్యం చెల్లించుకుంటున్నది.

## రూ.10 లక్షలలోపే 7 సీటర్స్ కార్లు..
## పవర్ ఫుల్ ఇంజన్..!

భారతదేశంలోని పెద్ద కుటుంబాలకు ఏడు సీట్ల కార్లు బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ కార్లు సరసమైన ధరకు మంచి స్థలం, సౌలభ్యాన్ని అందిస్తాయి. మారుతి, రెనాల్ట్, మహీంద్రా, సిట్రోయెన్, టయోటా, కియా వంటి బ్రాండ్ల నుండి అనేక కార్లు అందుబాటులో ఉన్నాయి.

రెనాల్ట్ ట్రైబర్, రూ. 6.3 లక్షలు - 9.17 లక్షలు: ఈ చిన్న వ్యాం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది 72 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేసే 1-లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. మధ్య సీట్లు 60:40 నిష్పత్తిలో విభజించింది కంపెనీ. ముందుకు, వెనుకకు కదిలించుకోవచ్చు. అలాగే వంగినట్లుగా కూడా సెట్ చేసుకోవచ్చు. చివరి సీటును సులభంగా యాక్సెస్ చేయవచ్చు. సామాను కోసం స్థలం చేయడానికి సీట్లను తీసివేయవచ్చు. కియా కేరెన్స్, రూ.11.41 లక్షలతో ప్రారంభం: ఇది 115 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేసే 1.5-లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది స్టైలిష్, సౌకర్యవంతంగా ఉంటుంది. ఇది పెద్ద కుటుంబాలకు మంచిది. ఇవి పెద్ద కుటుంబాల అవసరాలను తీరుస్తాయి. మారుతీ ఎర్టిగా, రూ. 9.12 లక్షలు - 13.41 లక్షలు: ఈ కారులో 1.5-లీటర్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఇది 103 హార్స్‌పవర్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీని డోర్స్ వెడల్పుగా ఉంటాయి. దీని వలన లోపలికి, బయటికి వెళ్లడం సులభం అవుతుంది. ముందు సీట్లు సౌకర్యవంతంగా ఉంటాయి. మధ్య సీట్లను వెనుకకు జారవచ్చు. మధ్యలో ఉన్న పెద్ద కిటికీ ఉంటుంది. చివరి సీటులో ఇద్దరు వ్యక్తులు సౌకర్యవంతంగా కూర్చోవచ్చు. ఇక్కడ ాజ వెంట్లు్ -జ ఛార్జింగ్ పోర్ట్‌లు కూడా ఉన్నాయి. మహీంద్రా బొలెరో, రూ. 9.81 లక్షలు - 10.93 లక్షలు: 1.5 లీటర్ డీజిల్ ఇంజిన్ కలిగిన ఈ కారు 76 హార్స్‌పవర్‌ను అందిస్తుంది. ఇది పాత డిజైన్‌తో కూడుకున్నది. తక్కువ సౌకర్యవంతంగా ఉంటుంది. ఎత్తు ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కడం, దిగడం కష్టం. ముందు, మధ్య సీట్లు అంత సౌకర్యవంతంగా ఉండవు.

# మొక్కలను సంరక్షించి ప్రకృతిని కాపాడుకుందాం

**-చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాంరెడ్డి**

**చౌటుప్పల్.జులై 28.ప్రభాత సూర్య:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి ప్రకృతిని కాపాడుకుందామని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి అన్నారు.చౌటుప్పల్ మండల కేంద్రం, 03వవార్డు లింగోజిగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి ఆదివారం సందర్శించి పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి వందరోజుల కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమంను ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు వారి చేతుల మీదుగా మొక్కలను అందజేసి వాటిని సంరక్షించి పెద్ద వృక్షాలుగా చేయాలని కోరారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులకు మొక్కలను సంరక్షించి పెద్ద చేయడం వలన మనిషికి కావలసినంత ఆక్సిజన్ అందుతుందని వారికి తెలిపారు. మొక్కలను పెంచడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు బాగా చదువుకొని దేశపురోభివృద్ధికి సాయపడాలని కోరారు. విద్యార్థులకు మొక్కలు పెంచడానికి గల కారణాలను వివరించి ప్రతి వ్యక్తి 30 మొక్కలను నాటాలని విద్యార్థులకు తెలిపారు. పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలియజేశారు. టాయిలెట్స్ ని పరిశీలించి పిల్లలు



అనారోగ్యానికి గురవ్వకుండా చర్యలు తీసుకొని టాయిలెట్స్ ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డు ఆఫీసర్ నాగరాజు, ఎస్సై హనుమాన్ ప్రసాద్,ఈఈ రేణు కుమార్, అంజయ్య, విద్యార్థులు, గ్రామ ప్రజలకు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్లపై ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలి

**-చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాంరెడ్డి**



**చౌటుప్పల్.జులై28. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జాతీయ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్లపై ట్రాఫిక్ సమస్య లేకుండా ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ట్రాఫిక్ రద్దీగా ఉన్న సర్వీస్ రోడ్ల వెంట ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. సర్వీస్ రోడ్ల పై ఇరువైపులా వాహనాలను విచ్చలవిడిగా వాహనదారులు పెట్టి వెళ్తున్నారని దీనివల్ల వాహన రాకపోకలకు, పాదాచారులకు ఇబ్బంది కలుగుతుందని దీనిపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు సూచించారు. సర్వీస్ రోడ్లపై వాహనాలను అడ్డంగా పెట్టడంపై ట్రాఫిక్ పోలీసులతో ఆయన చర్చించారు. ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వాహన రాకపోకలకు అంతరాయం కలిగి ప్రయాణికులకు ఇబ్బంది ఎదురవుతుందని ట్రాఫిక్ పోలీసులకు వివరించారు.

## మేఘన్న అభయ హస్తం

**మృతురాలి కుటుంబానికి మేఘన్న రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేత**



**బివనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి** వనపర్తి మున్సిపాలిటీ 4వ వార్డు బాలనగర్ కు చెందిన ఎద్దుల తిరుపతయ్య మాతృమూర్తి ఎద్దుల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఇట్టి విషయాన్ని ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు బి. మన్యం కొండ, స్థానిక మాజి కౌన్సిలర్. పద్మ పరశు రాంలు వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘా రెడ్డి గారికి, నియోజకవర్గ సమన్వయ కర్త.లక్కాకుల సతీష్ కుమార్ గారికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి అన్నగారు మేఘన్న అభయస్థ%శీ% ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు.అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతురాలి పార్థికదేహానికి పూలమాల వేసి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు నరేందర్, కురుమూర్తి, లక్ష్మణ్, రాజు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.బి

## జెనిగె విష్ణు ఇంట్లో బోనాల సందడి



**హయత్ నగర్, జూలై 29, ప్రభాత సూర్య:** తెలంగాణ ఉద్యమకారుడు, టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్ ఇంట్లో బోనాల సందడి నెలకొంది. విష్ణు ఆహ్వానం మేరకు టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ బోనాల వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుఖశాంతులతో, సుభిక్షంగా విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారింగుల నరేందర్ గౌడ్, బీఎస్పీ నాయకులు, ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ గువ్వల సాయి రామకృష్ణ ముదిరాజ్, రాష్ట్ర మున్సిపల్ కార్మికుల అధ్యక్షుడు చిత్రం సురేష్, రిపోర్టర్ అడ్ల జగన్, టీయూఎఫ్ మున్సిపల్ అధ్యక్షులు అందేకార్ బాబులాల్, లక్ష్మణ్ ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రీషన్,వాటర్ మెన్ ఉద్యోగులతో సమావేశం






**విద్యుత్, నీటి సమస్యల తలెత్తకుండా చూడాలి...**

**చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి**

**చౌటుప్పల్.జులై 28. ప్రభాత సూర్య** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో, మున్సిపల్ పరిధిలో ఎక్కువ నీటి సమస్య ఎదురవుతున్న సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్, నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి తెలిపారు. సోమవారం పురపాలక సంఘంలోని ఎలక్ట్రీషన్,వాటర్ మెన్ ఉద్యోగులతో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమావేశంను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొన్ని వార్డులలో వీధి లైట్లు అక్కడక్కడ వెలుగుతూ ఉండటం, నీటి కొరత సమస్య ఎక్కువగా ఉంటుందని తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఎలక్ట్రీషన్ పరంగా గాని , నీటి కొరత సమస్య వలన గాని ప్రజలకు ఇబ్బంది కలగకూడదని వారికి తెలియజేశారు. ఆయా శాఖలకు సంభందించిన ఉద్యోగులందరూ సక్రమంగా వారి పనిపై నిమగ్నమై విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య వచ్చిందని తెలిసిన వెంటనే స్పందించి ప్రజలకి తక్షణ సదుపాయం అందించాలానే దృఢ సంకల్పంతో పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ తో 254 ఎకరాల రైతుల భూమి కాజేసిన దేవాదాయ శాఖ

**ప్రజావాణిలో**

**జెసికి వినతిపత్రం**

**నల్గొండ జూలై 28 ప్రభాత సూర్య** సోమవారం ప్రజావాణి కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు నాంపల్లి మండలం తిరుమల గిరి గ్రామానికి చెందిన సుమారుగా 100 మంది రైతులకు చెంద వలసిన భూమి ని దేవాదాయ శాఖ వారు కాజేసిన వైనం. వివరాల లోకి వెళ్తే తిరుమల గిరి గ్రామానికి చెందిన 21 సర్వే నెంబర్ లలోని 254 ఎకరాల పైచిలుకు భూమిని దేవాదాయ శాఖ వారు /2630/97 ఫైల్ నెంబర్ తో ఒక నకిలీ డాక్యుమెంట్ తయారు చేసుకొని మోసపూరితంగా "శ్రీరామ స్వామి దేవాలయం" పేరున పట్టా పొందడం జరిగింది. వాస్తవానికి ఈభూమి సీతారామయ్య పంతులు ఏ శ్రీరామ స్వామి గారికి చెందింది. అతనికి ఈ భూమి పసునూరి బుచ్చయ్య దొర గారి నుండి 1952 సంవత్సరం లో దాన గ్రహీతముగా వచ్చింది. కాకపోతే తరువాత కాలంలో శ్రీరామ స్వామి గారు ఊరు వదిలి వెళ్ళిపోయాడు, అతని వారసులు ఎవరు ఈ భూమి గురించి రాకపోవడం మూలాన ఈ విషయం అలాగే మరుగున పడిపోయింది. రైతులు యధావిధిగా సాగుచేసుకుంటూ పోయారు తప్పించి వారి పేదరికం మూలంగా పట్టాల కొరకు ప్రయత్నం చేయలేదు. ఇది అదును గా చేసుకొని కొందరు వ్యక్తులు, అధికారులు కుట్ర పూరితంగా రైతులకు అన్యాయం చేయాలనే వక్ర బుద్ధి తో శ్రీరామ స్వామి పేరు చివరన దేవాలయం ను చేర్చి శ్రీరామ స్వామి దేవాలయం గా దొంగ కాగితాలు సృష్టించి 2006 సంవత్సరం లో 1997 సంవత్సరం లో వచ్చి నట్లుగా రికార్డు సృష్టించి దేవాదాయ శాఖ పేరున భూమి ఎక్కించుకోవడం జరిగింది. ఇక్కడ గమనించ తగ్గ విషయం ఏమిటంటే ఇది పట్టా భూమి, ఇనాం



భూమి కాదు, పట్టా భూమి కి ఇనాం సర్టిఫికెట్ ఇవ్వడం అనేది నమ్మశక్యం కాని పని, /2630/97 నకిలీ అని చెప్పడానికి ఈ ఒక్క అంశం చాలు, ఇలా చూస్తూ పోతే ఈ డాక్యుమెంట్ కు సంబందించి ఎన్నో చిత్ర విచిత్రాలు బయట పడుతున్నాయి, మరో వైపు ఈ అంశం పని క్రైమ్ 107/22 తో నాంపల్లి స్టేషన్ నందు కేసు కూడా నమోదు కాబడి ఉంది, కాని రెవిన్యూ, దేవాదాయ శాఖల వారు సహకరించ పోవడం వల్ల దర్యాప్తు ముందుకు పోవడం లేదు. కావున ఈ విషయం పై సమగ్ర విచారణ జరిపి ఇట్టి నిజమైనదా లేక నకిలీ దా అని తెల్చవలసినది గా రైతులు వచ్చి కలెక్టర్ గారిని కోరడమైనది. కలెక్టర్ గారి ముందు ఉన్న ఒకే ఒక ప్రశ్న, /2630/97 ఫైల్ నెంబర్ తో ఇచ్చిన సర్టిఫికెట్ నిజమైనదా లేక నకిలీ దా అని తేల్చడం. నిజమైనది అయితే రైతులు కోర్ట్ కు న్యాయం కోసం పోరాడుతారు లేదు నకిలీ ది అని నిర్ధారణ అయితే కలెక్టర్ గారు అట్టి డాక్యుమెంట్ చెల్లుబాటు ను రద్దు చేసి, మోసానికి పాల్పడిన వ్యక్తులు, అధికారుల పై చర్య తీసుకొన వలసి ఉంటుంది అని కోరారు ఈ కార్యక్రమంలో తిరుమని లక్ష్మీనారాయణ, గునబోయిన చంద్రయ్య, నాంపల్లి సైదులు, సత్య చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రఖ్యాత అనంత్ డైమండ్స్ నుండి అద్భుతమైన బ్రైడల్ జ్యువెలరీ ఎగ్జిబిషన్


**ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ**

**నాణ్యత, డిజైన్, కారిగిరిలో అత్యుత్తమతకు నిదర్శనం**




**కూకట్ పల్లి, జులై 28 (ప్రభాత సూర్య) :** ప్రఖ్యాత ఆభరణాల బ్రాండ్ అనంత్ డైమండ్స్, తన ప్రత్యేక బ్రైడల్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను జూలై 27, 28 తేదీలలో హోటల్ అభినంద్ గ్రాండ్, కూకట్‌పల్లి లో ఘనంగా నిర్వహించింది. ఈ ప్రదర్శనను శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ స్వయంగా ప్రారంభించారు. ఈ రెండు రోజుల ప్రదర్శనకు వందల సంఖ్యలో సందర్శకులు హాజరై అనంత్ డైమండ్స్ ప్రత్యేక డిజైన్లను, అధిక నాణ్యతను, కళాత్మక కారిగిరిని ఎంతో మెచ్చుకున్నారు. సాంప్రదాయ దేవాలయ నమూనాల నుంచి ఆధునిక డైమండ్ డిజైన్ల వరకు ప్రతి డిజైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా అనేక మంది మహిళలు, పెళ్లికూతుళ్లు తమకిష్టమైన బ్రైడల్ జ్యువెలరీను ఎంచుకున్నారు. అందరూ మా కలెక్షన్‌ను ఎంతో ఇష్టపడి ప్రశంసించారు. మరింత కలెక్షన్‌ను చూడాలనుకుంటున్న ప్రతి ఒక్కరిని మా అనంత్ డైమండ్స్ షోరూమ్ జూబ్లీహిల్స్ రోడ్ నెం. 46 కు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం. మీ స్వప్నాల ఆభరణం ఇక్కడ మీకోసం ఎదురుచూస్తోంది! ఈ కార్యక్రమం లో అనంత్ డైమండ్స్ అధినేత లు జాస్తి అనంత్ పద్మ శేఖర్, జాస్తి భాను ప్రకాష్, జాస్తి విష్ణు ప్రియ షో రూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి 1 లక్ష రూపాయలు అందజేసిన పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు



**మునుగోడు, జులై 28( ప్రభాత సూర్య) :** మునుగోడు మండల పరిధిలోని ఊకొండి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీశ్రీశ్రీ ఇంద్రపాల ముత్యాలమ్మ దేవాలయం లో మునుగోడు గ్రామానికి చెందిన కీ.ఎఎ శే.ఎఎ పాలకూరి ముత్తమ్మ మల్లయ్య ల జ్ఞాపకార్థం కుమారుడు కోడలు మునుగోడు గ్రామపంచాయతీ మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు ఆలయములో అమ్మవారి విగ్రహం,పోతురాజు విగ్రహం లతోపాటు గర్భాలయ రాతి సింహద్వారం లకు 1 లక్ష 116 రూపాయలు దాతగా అందజేశారు..ఈ సందర్భంగా గ్రామస్థులు ఆలయ కమిటీ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. పొలగొని సత్యం, పొలగొని సైదులు గౌడ్,నిమ్మల జగాలు,స్వామి, యర్రమాద వెంకన్న, గాదం లింగస్వామి, బోయపల్లి స్వామి,దొడ్డి రవి,నవీన్,స్వామి గ్రామస్థులు పాల్గొన్నారు.

## లారీలో అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

**చౌటుప్పల్.జులై 28. ప్రభాత సూర్య:** కొత్తగూడెం సంత నుంచి కొనుగోలు చేసిన 35 పశువులను చౌటుప్పల్ మీదుగా బహదూర్ పుర, హైదరాబాదుకు అక్రమంగా పశువులను తరలిస్తుండగా చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. సీఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. సోమవారం పెట్రోల్ మొబైల్ పోలీసులు చౌటుప్పల్ మండలం ఖైతపురం దగ్గర



వాహనాలు తనిఖీలు చేస్తుండగా సుమారు 12గంటల సమయంలో ఏపీ 12 వి 1448 గల నెంబర్ గల లారీని అనుమానాస్పదంగా ఆపి తనిఖీ నిర్వహించగా అందులో మొత్తం 35 పశువులు ఉన్నట్లు తెలిపారు. అట్టి పశువులను కొత్తగూడెం సంత నుండి కొనుగోలు చేసి బహదూర్ పుర ,హైదరాబాద్ కు నిందితులు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. వాహనాన్ని స్వాధీనం చేసుకొని డ్రైవర్ మహమ్మద్ మోహునుద్దీన్ (40) పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**రామాంజి సైదులు**

**ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు**



**నల్గొండ జూలై 28 ప్రభాత సూర్య** దళితులకు సంక్షేమ పథకాలు అందించాలని ఎం ఆర్ పి ఎస్ రామాంజి సైదులు మాదిగ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రామాంజి సైదులు మాట్లాడుతూ అంబేద్కర్ అభయహస్తం ద్వారా అర్హులైన ప్రతి దళితుల కుటుంబానికి 12, లక్షల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా గత ప్రభుత్వంలో కబరస్తాన్ వైకుంఠధామాల పేరుతో దళితుల వద్ద నుండి లాక్కున్న అసెంబ్లీ భూములకు హక్కులు కల్పించి పట్టాలి ఇవ్వాలన్నా రు. డప్పు, చెప్పు కు నెలకు 4 వేల పెన్షన్ ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీ ఇంటి నిర్మాణానికి వారు నిర్ణయించినా 5 లక్షల కాకుండా 10 లక్షలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కంపాలపల్లి వెంకటయ్య, పుల్లెంల యాదయ్య మాదిగ, పుల్లెంల ఏడుకొండలు మాదిగ, ఇంద్రపల్లి శీను, బరిగల యాదయ్య కొండపల్లి నరేష్ దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుతో మరిన్ని అవార్డులు సాధించి సామాజిక సేవలు అందించి ప్రజలు మన్ననలు పొందాలి

**౨ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**




**కూకట్ పల్లి, జులై 28 (ప్రభాత సూర్య) :** భవిష్యత్తుతో మరిన్ని అవార్డులు సాధించి సామాజిక సేవలు అందించి ప్రజలు మన్ననలు పొందాలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. ఇటీవల అనెలిప్ గ్రూప్ నుండి సోషల్ సర్వీస్ కేటగిరీ లో కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ కు చెందిన కర్కనాగరాజు బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025 అవార్డు అందుకున్న సందర్భంగా వారు సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండిరమేష్ ను మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో కలిసారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కార్మిక నాయకులు, పిజెఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజు కు బ్రాండ్ ఆఫ్ ఇండియా అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తాను చేసిన సామాజిక సేవలను గుర్తించి నా నియోజకవర్గంలో ఉంటున్న వ్యక్తి కి అవార్డు రావడం ఎంతో అభినందనీయమని వారు తెలిపారు. పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా అనేక సేవ కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. తను చేసిన సేవలకు తగిన గుర్తింపు అవార్డు రూపంలో వచ్చిందని ముందు ముందు అనేక అవార్డులు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, మునిసిపల్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ పాయింట్ల కేటాయింపులు మాలల కు తీవ్ర అన్యాయం

మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమాళ్ళ మధుబాబు

**నల్గొండ జులై 28 ప్రభాత సూర్య** దళితుల కు ఇచ్చిన హామీ మేరకు 18 శాతనికి రిజర్వేషన్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించాలి మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమాళ్ళ మధుబాబు ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల కేటాయింపుల్లో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రోస్టర్ విధానాన్ని వెంటనే సవరించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అనంతరం చేసిన రోస్టర్ విధానం సరిగా లేదని వెంటనే సవరించాలని కోరుతూ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన సూచనలను పట్టించుకోకుండా 2011 జనాభా లెక్కలను తీసుకొని ఎంఫరికల్ డేటా లేకుండానే జస్టిస్ శమీ మక్తల్ ఇచ్చిన తప్పుడు నివేదిక ఆధారంగా ఎస్సీల ను కులాల వారిగా వర్గీకరించి మాలలతో పాటు మరో 25 కులాలను గ్రూప్ 3 లో చేర్చి ఐదు శాతం రిజర్వేషన్ లను కల్పించడం తీవ్ర అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఐదు శాతం కూడా విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ లు అందకుండా రోస్టర్ విధానాన్ని రూపొందించారని పేర్కొన్నారు. గ్రూప్ 1లో అత్యంత వెనుకబడిన కులాలకు 15 కు ఒక పర్సెంట్ రిజర్వేషన్ ఇవ్వటం జరిగింది. వీరికి కేటాయించిన రోస్టర్ పాయింట్ 7, గ్రూప్ 2లో మాదిగ, మాదిగ ఉప కులాలు 18 ను ఉంచి వారికి 9 శాతం రిజర్వేషన్ కేటాయించగా వీరికి రోస్టర్ పాయింట్లు 2, 16, 27, 47, 52, 66, 72, 87, 97, గా ఉన్నాయి. గ్రూప్ 3 లో మాల, మాల ఉపగులాలు 26 ను ఉంచి రిజర్వేషన్ కేటాయించగా ఈ రోస్టర్ పాయింట్లు 22, 41, 62, 77, 91 గా ఉన్నాయి. ఈ అసంబద్ధ రోస్టర్ విధానం ద్వారా మాల, మిగతా 25 కులాలు ఉన్న గ్రూపు 3 వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. అందుకు నిదర్శనం శాతవాహన యూనివర్సిటీ ఇచ్చిన నోటిఫికేషన్ల లో ఎస్సీలకు మొత్తం ఆరు పోస్టులకు కేటాయించగా మొత్తం 15 శాతం లో 5 శాతం గా ఉన్న మాల, మాల ఉపకులాల వారికి రెండు పోస్టులు కేటాయించవలసి ఉండగా ఒక్క పోస్టు కూడా



కేటాయించకపోవడం అంటే ఈ రోస్టర్ విధానం ఎంత లోపాయిబిష్టంగా ఉందనేది అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి జంగాల భిక్షంగారు, రాష్ట్ర మహిళా కార్యదర్శి పాలపాటి సుమలత, నల్లగొండ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రాయల మౌనిక, జిల్లా కార్యదర్శి బూరుగు శ్రీలత, నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జంగాల శ్రీనివాస్, గుర్రంపాడు మండల అధ్యక్షుడు సల్వాది ప్రభాకర్, గుర్రంపోడు యూత్ అధ్యక్షుడు సల్వాది రజినీకాంత్, మాల మహానాడు నాయకులు తిరగమల్ల రమేష్, బూరుగు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆరోపణలు చేయడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారు

టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

**కూకట్ పల్లి, జులై 28 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బిజెపి, టిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై కువిమర్శలు చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ పేర్కొన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తమ పాలనలోని తప్పులను తన చేతగానితనాన్ని ప్రస్తుత ప్రభుత్వంపై వేయాలని చూస్తున్నారన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు కు గుబాటుకు పగుళ్లకు కాంగ్రెస్ నాయకులే కారణం అంటూ కేటీఆర్ చేసిన విమర్శలను రమేష్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని నువ్వు నడుపుతూ కూడా మేడిగడ్డ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోకుండా రెండేళ్ల తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై నెపం వేయాలని చూడడం నీ చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. మేడిగడ్డ విషయంలో కేటీఆర్ మతి ఉండే మాట్లాడుతున్నారా అంటూ రమేష్ ప్రశ్నించారు. అదేవిధంగా కేటీఆర్ ఇటీవల భాజపా నాయకుడు సీఎం రమేష్ వద్ద ఓ సామాజిక వర్గం పై బూతులు మాట్లాడుతూ విమర్శించడాన్ని అయన సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయం హేమ దుర్గ భవన్ నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. రాజకీయ అవసరాల కోసం వాడుకున్నన్నాళ్లు వాడుకొని ఇప్పుడు ఆ సామాజిక వర్గాన్ని విమర్శించడాన్నిఆయన తప్పు పట్టారు బీసీల అభివృద్ధికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు ఆమోదం కోసం పంపించిందన్నారు. అయితే ఈ విషయంలో ఎక్కడ కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ ఆదరణ పెరుగుతుందోనని భావించిన భాజపా నాయకులు బీసీ రిజర్వేషన్లు పై కూడా విమర్శలకు దిగటం వారి అజ్ఞానానికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ సైతం తన అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారన్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ముస్లిమ్స్ కు లబ్ధి చేకూరుతుందని చెప్పడాన్నితిరస్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేయాలని చూస్తుందన్నభాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మాటలను బండిరమేష్ ఖండించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనీయదని అదే జరిగితే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు రాష్ట్రంలోని రైతులందరికీ యూరియాను అందుబాటులో ఉంచుతుందని రమేష్ పేర్కొన్నారు.



## ప్రజలు పారిశుద్ధ్య నిర్వాహణలో భాగస్వాములు కావాలి


కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర




**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ప్రజలు పారిశుద్ధ్య నిర్వాహణలో భాగస్వాములు కావాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. సోమవారం కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళిక "ఒక మార్పు అభివృద్ధికి మలుపు" కార్యక్రమంలో భాగంగా కార్యాలయంలో తడి చెత్త, పొడి చెత్త, హానీకారక చెత్తపై స్వయం సహాయక సంఘాల సభ్యులకు కమీషనర్ బి.శరత్ చంద్ర అవగాహన కల్పించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ప్రతి మహిళను భాగస్వామ్యం చేస్తూ నూతన సంఘాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డీ.చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఓ కే.శివకుమార్, టీఎంసీ ఎస్.శ్రీలత, ఆర్పీలు, ఎస్‌హెచ్ జీలు సభ్యులు పాల్గొన్నారు.

## మైనార్టీ నాయకులు గౌసిద్దీన్ ఖురేషి ని పరామర్శించిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి





**సంస్థాన్ నారాయణపూర జూలై 28( ప్రభాత సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా** సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రంనికీ మైనార్టీ నాయకులు గౌసిద్దీన్ ఖురేషి పెద్ద కుమారుడు ఫెరోసిద్దిన్ ఖురేషి గురువారం రోజు అనారోగ్యంతో మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకోని సోమవారం వారి నివాసం నందు మైనార్టీ నాయకులు గౌసిద్దీన్ ఖురేషి ని కుటుంబసభ్యులను పర్మర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ఉప్పరగొని యాదయ్య,రాత్తిపెల్లి యాదయ్య, భూపని బలరాం, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు, ఉప్పల నాగరాజు, బద్దం గిరి, అబ్బన గొని వంశీ తదితరులు పాల్గొన్నారు

# దొంగల ముఠాను పట్టుకున్న చౌటుప్పల్ పోలీసులు

-నాలుగు లక్షల నగదు, ఐదు గ్రాముల బంగారు బిస్కెట్, చరవాణిలు, వాహనం స్వాధీనం...

-ముగ్గురు నిందితులు అరెస్ట్,పరారీలో మరో నిందితుడు...

-చోరీ జరిగిన 24 గంటల్లో నిందితులు పట్టివేత..

-సీఐ మన్మధ కుమార్ నేతృత్వంలో దొంగల ముఠా అరెస్ట్

**చౌటుప్పల్ .జులై 28. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక కేంద్ర పరిధి, ధర్మోజి గూడెం గ్రామం క్రాస్ రోడ్ వద్ద సోమవారం ఉదయం వాహనాల తనిఖీలలో ముగ్గురు దొంగల ముఠా నిందితులను చౌటుప్పల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం..చౌటుప్పల్ పట్టణంలోని చినకొండూర్ రోడ్ సమీపంలోని మసీదు వద్ద ఈనెల 26 వ తేదీ శనివారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో రూ.4,00,000 నగదు చోరీకి గురైన ఘటనపై కేసు నమోదు చేయబడిందన్నారు. ఫిర్యాదుదారుడు వీరగంధం శ్రీనివాస్ తన కారులో ఉంచిన నగదును దుండగుడు శివ అలియాస్ పుల్లారావు అపహరించాడని స్టేషన్లో ఫిర్యాదు అంద చేయగా, కేసు దర్యాప్తులో భాగంగా సీఐ మన్మధ కుమార్ నేతృత్వంలో ఈనెల 28 వ తేదీ సోమవారం ఉదయం ధర్మోజిగూడెం గ్రామం క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా వాహన తనిఖీల్లో ముగ్గురు నిందితులు పట్టుబడ్డట్లు సిఐ తెలిపారు.నిందితుల వద్ద నుండి 4 లక్షల రూపాయల నగదు, 5 గ్రాముల బంగారు బిస్కెట్, చరవాణిలు, మొబైల్ నెంబర్లు,అద్దెకి తీసుకున్న వాహనం, ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు. నిందితులు పోలీసుల విచారణలో తమ నేరాన్ని అంగీకరించినట్లు సిఐ తెలిపారు. నిందితులు ఆంధ్రప్రదేశ్, పలనాడు జిల్లా, మాచర్ల, నెహ్రూ నగర్ ప్రాంతానికి చెందిన వేముల పుల్లారావు(38), కర్నూలు జిల్లా, కల్లూరు



మండలం,శరీన్ నగర్ ప్రాంతానికి చెందిన కర్వాల సునీల్ కుమార్ (45), ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం, చంద్రపాలెం ప్రాంతానికి చెందిన మిద్దె జగదీష్ బాబు (46), నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. మరో నిందితుడు బత్తుల సాంబశివరావు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. నిందితులంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారని సిఐ తెలిపారు. నిందితులు గతంలోనూ నకిలీ నోట్ల ముఠాలు, నకిలీ బంగారం కేసులలో అరెస్ట్ అయినట్టు విచారణలో వెల్లడైందన్నారు.ఈ కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి త్వరలో ఛార్జ్ షీట్ దాఖలు చేస్తామని సిఐ మన్మధ కుమార్ తెలిపారు.సీఐ మన్మధ కుమార్ నేతృత్వంలో చోరీ జరిగిన 24 గంటల లోపే నగదు మొత్తం తిరిగి రికవరీ చేయడం, చాకచక్యంగా పోలీసులు నిందితులను పట్టుకోవడం తో ఏసిపి మధుసూదన్ రెడ్డి వారిని అభినందించారు

# బిజెపి సీనియర్ నాయకుడు వంగరి రఘు ని పరామర్శించిన

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర జూలై 28( ప్రభాత సూర్య )** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర మండల కేంద్రంనికీ చెందిన బిజెపి సీనియర్ నాయకులు వంగరి రఘు తల్లి వంగరి అనసూయ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం వారి నివాసం నందు వంగరి రఘుని పరమార్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ఉప్పరగొని యాదయ్య,రాత్తిపెల్లి యాదయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల



వెంకటేష్, గునిగంటి రాజు, ఉప్పల నాగరాజు, బద్దం గిరి, ఉబ్బరగొని వంశీ తదితరులు పాల్గొన్నారు

## కల్తీ కల్లు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

౦ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కీ వినతిపత్రం ఇచ్చిన సీపీఎం



**కూకట్ పల్లి, జులై 28 (ప్రభాత సూర్య) :**కల్తీ కల్లు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం సిపిఎం కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలపురం రాజశేఖర్ కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి మండల ప్రాంతంలో హైదర్ నగర్, ఎల్లమ్మబండ, భాగ్యనగర్ కాలనీ, ఇంద్రానగర్, ఇంద్ర హిల్స్ తదితర బస్తీలలో ఉన్నటువంటి కల్లు కాంపౌండ్లలో అల్ఫా జోలం, క్లోరోఫామ్,డైజోఫామ్ తదితర మత్తు పానీయాలు మురికినీటిలో కలిపి కల్తీ కళ్ళు తయారు చేసి అమ్మటం మూలంగా దాని త్రాగటం వలన పరిసర ప్రాంతాల 14 మంది ప్రజల ప్రాణాలు పోయాయని ఇంకా వందలాది మంది అనారోగ్యానికి గురై ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని అన్నారు. నిరుపేదలు రోజు కూలినాలు చేసుకునే కష్టజీవులు ప్రైవేట్ హాస్పిటల్లో లక్షల రూపాయలు ఫీజులు అవుతున్నాయని, వాటిని భరించే స్తోమత వారికి లేదని అన్నారు. అయినా కానీ తమ ప్రాణాలు కాపాడుకోవడం కోసం అప్పులు చేసి వైద్యం చేయించుకుంటున్నారని అన్నారు. ఇలాంటి నిరుపేద కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకోలేకపోగా యాజమాన్లకు తొత్తులుగా వ్యవహరిస్తూ ఇప్పటివరకు నష్టపరిహారం బాధితులకు చెల్లిస్తామని ముందుకు రాలేదని అందుకే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం కూకట్ పల్లి మండల కమిటీ తరపున కలెక్టర్ ఆఫీస్ వద్ద సోమవారం ఆందోళన, ధర్నా కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిదుర వీడి కళ్ళు కాంపౌండ్ల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని అన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ30 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, చికిత్స పొందుతున్న వారికి ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కల్తీకల్లును నిషేధించాలని అన్నారు. 14 మంది చావు కు కారణమైన యాజమాన్యంపై హత్య నేరం కింద కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కల్తీకల్లు సేవించడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చి ప్రాణాలు ఎలా పోతున్నాయో ప్రభుత్వ అధికారులు బస్తీ లలో అవగాహన సదస్సులు పెట్టి వివరించాలని అన్నారు. ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ప్రతిరోజు కల్లు కాంపౌండ్లలో ఉదయం సాయంత్రం రెండు పూటలు తనిఖీలు చేపట్టాలని తెలిపారు కల్తీ కళ్ళు తయారీకి ఉపయోగపడే రసాయనాలను నిషేధించాలని అన్నారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో తినే అన్ని ఆహార పదార్థాల్లో మంచి నూనె అల్లం పేస్ట్ కారం పాలు బిర్యాని ఫాస్ట్ ఫుడ్ తదితర ఆహార పదార్థాలలో కల్తీ జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.తదనంతరం జాయింట్ కలెక్టర్ విజేందర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పల్లి ధర్మారావు, బి.రాములు,వి. లక్ష్మి పతిరావు, జె.మల్లేష్, తమ్మినేనికృష్ణారావు, రాఘవరావు బాధితులు నాగరాజు, వెంకటేష్,రాణి, రవి,భీమ్రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ

రైతులు లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్స్ షాపులోనే విత్తనాలు కొనాలి

వ్యవసాయ అధికారి షేక్ మున్నా



**పెబ్బేరు జూలై 28. ప్రభాత సూర్య** లైసెన్సు కలిగిన ఫెర్టిలైజర్స్ షాపులోనే విత్తనాలు కొనాలని వ్యవసాయ అధికారి షేక్ మున్నా,తాసిల్దార్ మురళి, ఎస్ఐ యుగంధర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మండల కమిటీ నియమించి సోమవారం మండల కేంద్రంలోని పెబ్బేరు పట్టణానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి నకిలీ ఎరువులు అమ్ముతున్నారని మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయగా పెబ్బేరు పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసి షాప్ లలోని విత్తనాలు, మందులను రికార్డులు లైసెన్సు లకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు లైసెన్సు కలిగిన మందుల షాపులలోనే విత్తనాలను, మందులను కొని నష్టాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.యజమానులు నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే వారిపై చర్యలు తీసుకొని లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు.పలు షాపులో యజమానులు ప్రతి వస్తువును ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు. ఎరువుల బస్తాలను ఈపీఓఎస్ మిషన్ ల ద్వారా ఆధార్ కార్డు నెంబర్లు ఏంటర్ చేసి దానికి అనుగుణంగా ఎరువులను అమ్మాలన్నారు. షాపులలో ఉన్న ఎరువుల బస్తాలను ఈపీఓఎస్ మిషన్లో అమ్మిన ఎరువుల బస్తాలను సరి చూసి పరిశీలించామన్నారు. కార్యక్రమంలో అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ఎజెండా

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన ఎజెండాగా పని చేయడం జరుగుతుందని శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ తేజస్వినగర్, లక్ష్మీ నగర్, రెడ్డి బస్తీ, సిక్ చావని ప్రాంతాలలో రూ.91 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్, ప్యాచ్ వర్క్లకు శంకుస్థాపన చేశారు. వివిధ ప్రాంతాలలో రూ. 49 లక్షల వ్యయంతో యూజీడీ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల దీర్ఘకాల డిమాండ్లను నెరవేరుస్తూ నియోజకవర్గంలో అభివృద్ధి మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని వివరించారు. వర్షాకాలం దృష్ట్యా యూజీడీ పనులు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అభివృద్ధి పనులు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడంలో ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, స్థానిక కార్పొరేటర్, నాయకులు, ఆయాకాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి గణపతి ఉత్సవ కమిటీకి లడ్డు వేలం పాట డబ్బు అందజేసిన కమ్మరి చారి కుటుంబం

**గండిపేట్ : సూర్యా ప్రతినిధి** గత సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో, నవ రాత్రి పూజలు అందుకున్న పవిత్ర లడ్డును చారి వారి కుటుంబం రూ. 27 వేయిల కు స్వాధీనం చేసుకున్నారు. తాజాగా, ఈ రూ. 27 వేల నగదును సోమవారం అభయాంజనేయ స్వామి గణపతి ఉత్సవ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కమ్మరి చారి మాట్లాడుతూ, వినాయక చవితి నాడు లడ్డూను స్వాధీనం చేసుకోవడం మా కుటుంబానికి గొప్ప అదృష్టంగా భావిస్తున్నాం. భగవంతుడి ఆశీస్సులతో ఈ లడ్డూను మేము పొందగలిగాం. దేవుని సేవకోసం ఉపయోగపడే ఈ రూపాయి మా చేతి ద్వారా సమర్పించుకోవడం గర్వకారణం. ఇలాంటి ఉత్సవాల ద్వారా సమాజంలో భక్తి, ఏకతా, సేవా భావనలు మరింతగా పెరుగుతాయని మా నమ్మకం, అని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, వినాయక చవితి పర్వదినంలో లడ్డూ వేలం ద్వారా వచ్చిన ఆదాయం మా ఉత్సవ కమిటీ కార్యకలాపాలకు ఎంతో సహాయపడుతుంది. గత సంవత్సరం చారి వారి కుటుంబం ఉత్సాహంతో భాగస్వాములై రూ. 27 వేల విలువైన లడ్డును దక్కించుకోవడం ప్రశంసనీయం. ఇటువంటి భక్తిశ్రద్ధలతో చేసిన సహకారం గణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మాకు బలాన్నిస్తుంది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు దసపతి రాజు, సంగ్గి శెట్టి లక్ష్మన్, ఏర్వ కుమారస్వామి, దస బాలరాజ్, అదేట్ల నరేష్, సగ్గం మహేష్, మేకల సాయి కిషోర్, దోర్నాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# దొంగల ముఠాను పట్టుకున్న చౌటుప్పల్ పోలీసులు

**నాలుగు లక్షల నగదు, ఐదు గ్రాముల బంగారు బిస్కెట్, చరవాణిలు, వాహనం స్వాధీనం...**


**ముగ్గురు నిందితులు అరెస్ట్,పరారీలో మరో నిందితుడు... చోరీ జరిగిన 24 గంటల్లో నిందితులు పట్టివేత..**

**సీఐ మన్మధ కుమార్ నేతృత్వంలో దొంగల ముఠా అరెస్ట్**









**చౌటుప్పల్ జులై 28 ప్రభాత సూర్య:**

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పురపాలక కేంద్ర పరిధి, ధర్మోజి గూడెం గ్రామం క్రాస్ రోడ్ వద్ద సోమవారం ఉదయం వాహనాల తనిఖీలలో ముగ్గురు దొంగల ముఠా నిందితులను చౌటుప్పల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకు న్నారు. సీఐ మన్మధకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ పట్టణంలోని చినకొండూర్ రోడ్ సమీపంలోని మసీదు వద్ద ఈనెల 26 వ తేదీ శనివారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో రూ.4,00,000 నగదు చోరీకి గురైన ఘటనపై కేసు నమోదు చేయబడిందన్నారు. ఫిర్యాదుదారుడు వీరగంధం శ్రీనివాస్ తన కారులో ఉంచిన నగదును దుండగుడు శివ అలియాస్ పుల్లారావు అపహరించాడని స్టేషన్లో ఫిర్యాదు అంద చేయగా, కేసు దర్యాప్తులో భాగంగా సీఐ మన్మథ కుమార్ నేతృత్వంలో ఈనెల 28 వ తేదీ సోమవారం ఉదయం ధర్మోజిగూడెం గ్రామం క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా వాహన తనిఖీల్లో ముగ్గురు నిందితులు పట్టుబడ్డట్లు సిఐ తెలిపారు.నిందితుల వద్ద నుండి 4 లక్షల రూపాయల నగదు, 5 గ్రాముల బంగారు బిస్కెట్, చరవాణిలు, మొబైల్ నెంబర్లు,అద్దెకి తీసుకున్న వాహనం, ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వెల్లడించారు. నిందితులు పోలీసుల విచారణలో తమ నేరాన్ని అంగీకరించినట్లు సిఐ తెలిపారు. నిందితులు ఆంధ్రప్రదేశ్, పలనాడు జిల్లా, మాచర్ల, నెహ్రూ నగర్ ప్రాంతానికి చెందిన వేముల పుల్లారావు(38), కర్నూలు జిల్లా, కల్లూరు మండలం,శరీన్ నగర్ ప్రాంతానికి చెందిన కర్వాల సునీల్ కుమార్ (45), ఆంధ్రప్రదేశ్, పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం, చంద్రపాలెం ప్రాంతానికి చెందిన మిద్దె జగదీష్ బాబు (46), నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. మరో నిందితుడు బత్తుల సాంబశివరావు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. నిందితులంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారని సిఐ తెలిపారు. నిందితులు గతంలోనూ నకిలీ నోట్ల ముఠాలు, నకిలీ బంగారం కేసులలో అరెస్ట్ అయినట్టు విచారణలో వెల్లడైందన్నారు.ఈ కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి త్వరలో ఛార్జ్ షీట్ దాఖలు చేస్తామని సిఐ మన్మథ కుమార్ తెలిపారు.సీఐ మన్మథ కుమార్ నేతృత్వంలో చోరీ జరిగిన 24 గంటల లోపే నగదు మొత్తం తిరిగి రికవరీ చేయడం, చాకచక్యంగా పోలీసులు నిందితులను పట్టుకోవడం తో ఏసిపి మధుసూదన్ రెడ్డి వారిని అభినందించారు.

# రేకుర్తి శ్రీలక్ష్మీనర్సింహా స్వామి దేవాలయాన్ని సందర్శించిన గంగుల కమలాకర్

**9వ షెడ్యూల్లో బీసీ రిజ్వేర్వేషన్‌ను పొందుపరచాలని డిమాండ్**



**కరీంనగర్ :** కరీంనగర్ నగరంలోని రేకుర్తి శ్రీలక్ష్మీనర్సింహా స్వామి దేవాలయాన్ని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ సందర్శించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. దేవాదాయ శాఖ నుండి ప్రత్యేక నిధులు చేయించి రానున్న రోజుల్లో అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ రేకుర్తి లక్ష్మీనర్సింహాస్వామి చాలా గ్రొప్ప దేవాలయం ప్రపంచంలోనే శంఖు చక్రాలతో వేలిసిన ఏకైక స్వయంభూ దైవమని కొనియాడారు. దీన్ని గత పాలకులు విస్మరించారన్నారు. కేసీఆర్ పాలనలో 25 లక్షల వ్యయంతో అభివృద్ధి చేశామన్నారు. యాదగిరి దేవస్థానం తరహాలో అభివృద్ధి చేయాలన్నారు. చాలా ఫవర్ ఫుల్ గాడ్ లక్ష్మీ నర్సింహాస్వామి అన్నారు. అసంతృప్తిగా మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని కోరారు. కాంగ్రెస్, బిజేపీ మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ రెండు పార్టీల మధ్య బీసీల మనోభావాలను నలిగిపోతున్నాయన్నారు. 42 శాతం బీసీ రిజ్వేర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేయాలని అన్నారు. 9వ షెడ్యూల్లో 42 శాతం బీసీ రిజ్వేర్వేషన్‌ను పొందుపరచాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డికి సిద్దశుద్ధి ఉంటే డిల్లీలో తిష్టవేసి 9వ షెడ్యూల్లో 42 శాతం బీసీ రిజ్వేర్వేషన్‌ను పొందుపరఎతీ, డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డికి సిద్ధశుద్ధి ఉంటే డిల్లీలో తిష్టవేసి సాదించుకునే వరకు ఉద్యమించాలని, అందుకు మేం కూడా అండగా ఉంటామన్నారు. అఖిలపక్ష కమిటితో కేంద్రంలో ఒప్పించుకోవాలని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం పోయాకా, మోడీ, చంద్రబాబు విషం నింపే కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తెలంగాణను తరిగి ఎపిలో కలిపేందుకు జరిగే కుంట్రలో బాగంగానే సీఎం రెచ్చిపోయి మాట్లాడుతున్నాడని అన్నారు. బీఆర్ఎస్ పుట్టింది కేవలం తెలంగాణ కోసం, మా పార్టీ ఏ పార్టీలో కలిసేది లేదన్నారు. మోడి,రేవంత్ కుట్రలు సాగవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కొత్తపెల్లి మండల శాఖ అధ్యక్షులు కాసరపు శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సుధ గోని మాధవి- కృష్ణ గౌడ్, ఎదుల రాజశేఖర్, అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, సుడా మాజీ డైరెక్టర్ నేతి రవివర్మ, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నాయకులు రాచకొండ నరేష్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## అప్యాయంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-2007 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పదవ తరగతి చదువుకొని 18 పూర్తి కావడంతో పూర్వ విద్యార్థులు అంతా పాఠశాల ప్రాంగణంలో ఒకే చోట కలిసి గత నాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులంతా ఒకే చోట కలవడంతో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణం నెలకొంది. అనంతరం విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ గురువులు నిరంజన్, కృష్ణమూర్తి, ప్రసన్న లక్ష్మి, ఇస్మాయిల్, శైలజ, జంగాచారి, కిషన్, లవలక్ష్మి, జయశ్రీ, గణేష్, చారి, విజయలక్ష్మి, యాదయ్య, ఆయమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## జేఎంసీలో ఎస్ఏ గ్లోబల్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత బ్యాగ్‌ల పంపిణీ




**గండిపేట్, : సూర్య ప్రతినిధి** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విద్యార్థులకు ఎస్ఏ గ్లోబల్ సంస్థ ఆధ్వర్యంలో ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం హైదర్‌షాకోట్ లోని ప్రాథమిక పాఠశాలలో ఎస్ఏ గ్లోబల్ సంస్థ వారు విద్యార్థులకు ఉచిత బ్యాగ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలలను ఎంచుకొని పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, టీచర్లు, ఎస్ఏ గ్లోబల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వీసం సుందర్ నియామకం

**మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేతులు మీదుగా నియమక పత్రం అందజేత**




**ప్రభాత సూర్య (మర్రిగూడ):** ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తన నియామకానికి సహకరించిన నాగరిప్రీతం బోడస్వాములకు ధన్యవాదాలు తెలుపుతున్న అని వీసం సుందర్ కొనియాడారు.. నల్గొండ జిల్లా మర్రిగూడ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వీసం సుందర్ ను నియమిస్తున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సోమవారం సుందరకు నియమక పత్రాన్ని అందించారు.. ఈ సందర్భంగా సుందర్ మాట్లాడుతూ... మర్రిగూడ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తనపై నమ్మకం ఉంచి నియామకానికి సహకరించిన నాగరిప్రీతం బోర్ద స్వాములకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, పాల్వాయి అనిల్ రెడ్డి, బండి హనుమంత్, మేకల జగన్మోహన్ రెడ్డి, జాగాల్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు...

## పట్టణాభివృద్ధిలో ప్రతి పౌరుడి పాత్ర కీలకం

**కమిషనర్ హన్మంతరెడ్డి,**

**అక్షర రేఖ సూర్యాపేట ప్రతినిధి** 48వ వార్డులో నిర్వహించిన సమావేశంలో కమిషనర్...

సూర్యాపేట, జూలై 15 : ప్రజల భాగస్వామ్యం లేకుండా పట్టణ అభివృద్ధి సాధ్యపడదని, ప్రతి నివాసితుడూ తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక 48వ వార్డులో 100 రోజుల పట్టణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన మున్సిపల్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ం ప్రజల సహకారంతోనే పారిశుద్ధ్య నిర్వహణ, కాంతివ్యవస్థ, చెత్త సేకరణ వంటి అంశాల్లో మెరుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఇంటి వద్ద చెత్తను తడిగా, పొడిగా వేరు చేసి ఇవ్వాలన్న సూచనలతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు సూచనలు చేశారు. కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలను ప్రజల నుంచి స్వయంగా తెలుసుకున్నారు. పట్టణం మనందరిది... దీని అభివృద్ధికి మేం పని చేస్తాం, మీరు భాగస్వామ్యం కావాలి" అని కమిషనర్ హన్మంతరెడ్డి వ్యాఖ్యానించారు.మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న ,మున్సిపల్ అధికారులు డీ.ఇ.సత్యరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,ఏ.ఇ.తిరుమలయ్య ,ఆర్ .ఐ లు గౌసుద్దీన్ ,ఇండ్ల మనోజ్ కుమార్ ,వార్డు అధికారి యశ్వంత్ ,టీఎంసీ శ్వేత ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ , సయ్యద్ సమ్మి ,హెల్త్ సిబ్బంది, కాలనీ ప్రతినిధులు, మహిళలు, యువత ఈ సమావేశంలో పాల్గొన్నారు."





# దుల్కర్ 'ఆకాశంలో ఒక తార'.. గ్లింప్స్ చూశారా?

మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ తెలుగులో వరస సినిమాలు చేస్తున్నాడు. హీరో రానాతో పాటు 'కాంత' అనే మూవీని నిర్మిస్తున్న దుల్కర్.. అందులో హీరోగానూ చేస్తున్నాడు. 1950–60ల్లో ఓ హీరో–డైరెక్టర్ మధ్య జరిగే ఇగో క్లాష్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో దాన్ని తెరకెక్కిస్తున్నారు. మరోవైపు తెలుగులోనే 'ఆకాశంలో ఒక తార' చిత్రంలోనూ నటిస్తున్నాడు. సోమవారం దుల్కర్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ చేశారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ నిర్మిస్తున్న 'ఆకాశంలో ఒక తార' సినిమాలో దుల్కర్ హీరో కాగా పవన్ సాధినేని దర్శకుడు. జీవీ ప్రకాశ్ సంగీతమందిస్తున్నాడు. గ్లింప్స్‌లో అలానే దుల్కర్‌ని ఓ సాధారణ కుర్రాడిగా చూపించారు. బ్యూటీఫుల్ విజువల్స్ కూడా ఉన్నాయి. అయితే ఓ పల్లెటూరికి చెందిన కుర్రాడు.. అంతరిక్షంలోకి వెళ్లాలనే తన కల ఎలా నెరవేర్చుకున్నాడు అనేదే స్టోరీ అని కొన్నాళ్ల క్రితం రూమర్స్ వచ్చాయి. టీజర్, ట్రైలర్ వస్తే ఇది నిజమా కాదా అని తెలుస్తుంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు.




# శర్వానంద్ నారి నారి నడుమ మురారి రిలీజయ్యేది ఎప్పుడో?

కథను నమ్మి సినిమాలు చేసే అతికొద్ది మంది టాలీవుడ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు శర్వానంద్. గతేడాది చివరగా మనమే సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు శర్వానంద్. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి నారి నారి నడుమ మురారి. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. ఈ మూవీ విడుదల తేదీని ఇప్పటికీ ఫైనల్ చేయకపోవడానికి కారణమేంటని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్ ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మేకర్స్ ఓటీటీ డీల్ ఫైనలైజ్ చేసే పనిలో ఉన్న కారణంగా విడుదల తేదీ ప్రకటించడంలో ఆలస్యం జరుగుతుందట. ఓటీటీ డీల్ సినిమా బిజినెస్‌లో చాలా కీలక పాత్ర పోషిస్తుందని తెలిసిందే. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఫన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతుంది. ఈ చిత్రంలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్, ఏజెంట్ ఫేం సాక్షి వైద్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ఇరువురు భామల కౌగిలిలో స్వామి , ఇరుకున పడి నీవు నలిగితివా అంటూ షేర్ చేసిన పోస్టర్ ఒకటి నెట్టింట హైప్ క్రియేట్ చేస్తుంది. ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర తెరకెక్కిస్తున్నారు. శర్వానంద్ మరోవైపు అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో %బాహ్హుతీఋ% 36లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# ఉల్లిపొర లాంటి చీరలో కృతి శెట్టి.. అందంతో చంపకంటున్న ఫ్యాన్స్!

అందాల ముద్దుగుమ్మ కృతి శెట్టి గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ చీరలో తన గ్లామర్‌తో చంపేస్తుంది. క్యూట్ క్యూట్ ఎక్స్ ప్రెషన్స్‌తో ఉన్న అందమైన ఫొటోస్ ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో షేర్ చేసింది. దీంతో ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఉప్పెన సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ముద్దుగుమ్మ కృతి శెట్టి. మొదటి సినిమాలోనే తన అందంతో టాలీవుడ్ ఆడియన్స్ మనసు దోచుకుంది ఈ అమ్మడు. బేబమ్మగా తెలుగు కుర్రకారు డ్రీమ్ గర్ల్‌గా మారిపోయింది. ఎంట్రీ ఇవ్వడంతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడంతో ఈ అమ్మడుకు ఆఫర్స్ క్యూ కట్టాయనే చెప్పాలి. బంగార్రాజు, కస్టడీ, శ్యామ్ సింగ రాయ్, మనమే, ఈ అమ్మాయి గురించి మీకు చెప్పాలి. ది వారియర్, మాచర్ల నియోజక వర్గం వంటి చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే ఈ ముద్దుగుమ్మ చేసిన సినిమాల్లో బంగార్రాజు, ఉప్పెన సినిమాలు బ్లాక్ బస్టర్‌గా నిలవగా మిగితా సినిమాలు మాత్రం అంత బజ్ క్రియేట్ చేయలేకపోయాయి. ముఖ్యంగా చెప్పాలంటే చేసిన ప్రతి సినిమా డిజాస్టర్‌గా మిగిలిపోయాయి. దీంతో ఈ అమ్మడుకు టాలీవుడ్‌లో ఆఫర్స్ రాకపోవడంతో తమిళ్, కన్నడ ఇండస్ట్రీస్ పై కన్నేసింది ఈ బ్యూటీ. ప్రస్తుతం అక్కడ వరస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది.అయితే ఓవైపు సినిమాలు చేస్తూనే, మరో వైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది కృతి. ఎప్పటికప్పుడు వరస ఫొటో షూట్స్ చేస్తూ.. తన అందంతో మతి పోగొడుతుంది. తాజాగా ఈ బ్యూటీ, రెడ్ చీరలో అందంగా రెడీ అయ్యి పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోల్లో ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంత క్యూట్‌గా ఉంది.ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో ఉల్లి పొరలాంటి చీరలో అందాలతో ఆగం చేయకు కృతి అని కొందరు కామెంట్స్ చేస్తే, మరికొందరు మాత్రం, రెడ్ చీరలో చాలా క్యూట్ గా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.





# విజయ్ దేవరకొండతో ఫ్యాన్స్ మీట్.. బిర్యానీతో పాటు సెల్ఫీలు

రౌడీబాయ్ విజయ్ దేవరకొండ తన అభిమానులతో కొంత సమయం పాటు సరదాగ గడిపారు. తను నటించిన కొత్త సినిమా కింగ్డమ్ విడుదల సందర్భంగా వారందరినీ కలుసుకున్నారు. అందుకు వేదికగా హైదరాబాద్‌లోని సారథి స్టూడియో నిలిచింది. తమ అభిమాన హీరోను కలిసి దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. విజయ్ దేవరకొండ ఏర్పాటు చేసిన ఫ్యాన్స్ మీట్‌లో ఎక్కువమంది కాలేజీ విద్యార్థులే పాల్గొన్నారు. వాస్తవంగా ఆయన్ను యూత్ ఎక్కువగా ఇష్టపడుతారని తెలిసిందే. ఈ క్రమంలో విజయ్ కూడా వారిని ఎంతమాత్రం నిరూత్సాహపరచలేదు. అక్కడికి వచ్చిన తన ఫ్యాన్స్ అందరితో ఫోటోలు దిగారు. వారందరూ కూర్చునేందుకు అన్ని ఏర్పాట్లు చేయడమే కాకుండా.. చికెన్‌తో పాటు బగారా అన్నం రెడీ చేపించారు. తమ పట్ల విజయ్ చూపిన ప్రేమకు అభిమానులు ఫిదా అయ్యారు. నేడు (జులై 28) కింగ్డమ్ ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్‌లో జరగనుంది. సాయింత్రం 5గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున విజయ్ ఫ్యాన్స్ పాల్గొననున్నారు. 'కింగ్‌డమ్' చిత్రం జులై 31న పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానుంది. 'జెర్సీ' మూవీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. పీరియాడికల్ నేపథ్యంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో ఇప్పటివరకూ కనిపించని వైవిధ్యమైన పాత్రలో, స్పై పోలీస్ ఆఫీసర్‌గా సందడి చేయనున్నారట విజయ్. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్, టీజర్, పాటలకి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రం రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. విజయ్ నటించిన ఏ సినిమా ఇప్పటి వరకూ రెండు భాగాలుగా రాలేదు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.